RNI.No. APTEL/2014/57702




Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 303 | గుంటూరు | బుధవారం, ఏప్రిల్ 30, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## రాజధానిలో మరిన్ని భూములు

# సమీకరణ



ఎయిర్‌పోర్టు, క్రికెట్ స్టేడియం కోసం మరికొంత భూమి అవసరం

వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది

వీటి నిర్మాణంతో భూముల విలువ పెరుగుతుంది

రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి రైతులకు ఆహ్వానం

రైతుల రిటర్న్‌బుల్ ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు

గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు మంజూరు

త్యాగాలు చేసిన రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు

**అమరావతి:**

రాజధానిలో మరిన్ని భూములు సమీకరించాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అని.. దీనికి అనుగుణంగా తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. "హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకని కొందరు ప్రశ్నించారు. కానీ, నాడు ముందుచూపుతో సేకరించినందునే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది" అని అన్నారు. అమరావతి రైతులతో సీఎం తన నివాసంలో సమావేశమయ్యారు. రాజధాని - మిగతా3లో

## యుద్ధ పరిస్థితులు వచ్చినా

# సిద్ధంగా ఉండాలి



- పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా..
- అతిమంచితనం వద్దు
- మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలి

**అమరావతి**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరవీరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. - మిగతా3లో



# పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి

- ప్రధాని మోదీ నివాసంలో కీలక సమావేశం
- ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి
- ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలి

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# అసెంబ్లీ కమిటీ

- ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని
- ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదు
- ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చాం
- ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలి



**విశాఖపట్నం**

ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తెలిపారు. విశాఖపట్నం లో మంగళవారం అసెంబ్లీ పిటిషన్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఆ కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు మీడియాతో - మిగతా3లో



## పహల్గాం మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం కల్పిస్తాం
- ఉగ్రదాడి మృతుడు సంతోష్ జగదలే కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది.
- జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

# మీరే పార్టీ.. పార్టీయే మీరు

- ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత
- గొంతులేని వారికి బాసటగా నిల్చేది మనమే
- ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపు

**అమరావతి**

రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, ఎక్కడికక్కడ అంతులేని అవినీతి జరుగుతోందని, వాటన్నింటినీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదని, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోందని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో వైయస్ జగన్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా జగన్ ఏమన్నారంటే.. ప్రజలకు అండగా పలు కార్యక్రమాలు చేయాలి. ఆ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయి దష్టిని కూడా ఆకర్షిస్తాయి. ఇంకా వాటి ద్వారానే మీ పనితీరు కూడా బయట పడుతుంది. ఈ ప్రక్రియలో పార్టీ జిల్లా అధ్యక్షులది చాలా కీలక బాధ్యత. సమాజంలో - మిగతా3లో





# ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీకి చెక్

- చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- స్కూళ్లలో ఫీజులు ఎంత మేరకు ఉండాలనే అంశంపై ప్రభుత్వం విధివిధానాలు ఖరారు
- ఢిల్లీ ప్రభుత్వం చారిత్రాత్మక,సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది
- ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025 ముసాయిదా బిల్లును ఈరోజు కేబినెట్ ఆమోదించిందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను : ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

# సంపాదకీయం

## సిరులొలికిస్తున్న సింగరేణి

కోలిండియా సహా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర బొగ్గు ఉత్పత్తి సంస్థలు వేటిల్లో లేని విధంగా ఉద్యోగులకు ఏటేటా లాభాల్లో వాటా అందజేస్తున్న ఏకైక సంస్థ సింగరేణి. ఆర్థిక సంవత్సరం పూర్తి అయి దసరా సీజన్ వచ్చిందంటే సింగరేణి ప్రాంతంలో లాభాల బోనస్ ఒక హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రకటించగానే ఇక రాష్ట్రవ్యాప్తంగా అది చర్చనీయాంశం. లాభాల ప్రకటన వాటా నిర్ణయం అన్నింటికీ కీలకం ఉత్పత్తి లక్ష్యసాధన.ప్రతి సంవత్సరం లాగే గత ఆర్థిక సంవత్సరం 2024 –25 లోనూ లక్ష్యానికి చేరువగా ఉత్పత్తి, రవాణా సాధించింది. సింగరేణిలోనే 202324 గత ఆర్థిక సంవత్సరం రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించగా ఈసారి ప్రతికూల పరిస్థితుల్లోనూ సిఎండి సమర్థనాయకత్వం రాష్ట్రప్రభుత్వ సహకారంతో అంతకుమించి లాభాలు రానున్నట్లు అంచనా.అదే జరిగితే ఈసారి కూడా బొగ్గుబాయి ఉద్యోగులు భారీగా లాభాల బోనస్ పొందనున్నారు. 1889లో బ్రిటిష్ నైజాం సర్కార్ సంయుక్తంగా దక్కన్ కంపెనీగా ప్రారంభమై 1920 డిసెంబర్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీగా రూపాంతరం చెందింది. తెలంగాణ మాగానాల్లో పురుడు పోసుకొని తెలంగాణ చరిత్రలో ఒక భాగమై.. ఉద్యోగులకు కన్నతల్లి కంటే ఎక్కువగా గుర్తింపుపొందింది. తన 136 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో అనేక విజయాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వరంగ సంస్థగా లాభాల్లో కొనసాగుతున్నది. సంస్థ ప్రారంభం నాటినుండి ఎన్నో లక్షల మందికి ఉపాధి కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెంట్లు, రాయల్టీల రూపకంగా ఆదాయాన్ని సమకూరుస్తూ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తుంది.కాలానుగుణంగా యాంత్రీకరణను సద్వినియోగ పరుచుకుంటూ నేటికీ ప్రత్యక్షంగా 40 వేల మందికి, పరోక్షంగా మరో 30 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తూ తెలంగాణ కొంగుబంగారంగా నిలుస్తున్నది సింగరేణి. కేవలం ఉపాధి కల్పించడం మాత్రమే కాదు ఏటేటా లాభాల వాటగా సింగరేణి ఆర్జిస్తున్న లాభాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగులకు వాటా చెల్లిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుంది. దివాలా స్థితినుంచి లాభాల్లోకి 1990 దశకంలో సింగరేణి మనగడకు సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. రెండుసార్లు బిఐఎఫ్ఆర్ వరకు వెళ్లి దాదాపుగా సంస్థ మూసివేత పరిస్థితిలు నెలకొన్నాయి.

అప్పుడు కేంద్ర ప్రభుత్వం అప్పటి కేంద్ర మంత్రి, పెద్దపల్లి ఎంపీ 'కాకా' గడ్డం వెంకటస్వామి 1000 కోట్ల అప్పుగా అందించి సంస్థ నిలదొక్కుకునేందుకు అండగా నిలిచింది. అనతికాలంలోనే అప్పును వడ్డీతో సహా తిరిగి చెల్లించడమేకాక లాభాల్లోకి అడుగిడింది సింగరేణి.అయితే అప్పటి రాష్ట్ర సర్కారు అకారణ సమ్మెలతో సంస్థ మనుగడకే కష్టం, సంస్థకు లాభాలు వస్తే అందులో వాటా చెల్లిస్తామన్న ప్రకటనను సీరియస్‌గా తీసుకున్న సింగరేణి ఉద్యోగులు ఒక కుటుంబంగా శ్రమించి మూసివేతకు దగ్గరపడ్డ సంస్థను 1998–1999 ఆర్థిక సంవత్సరానికి లాభాల్లోకి తీసుకొచ్చారు. దీంతో అప్పటి యూనియన్ నాయకులు రాష్ట్రప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఒత్తిడి చేయడంతో తొలిసారి 10% లాభాల బోనస్ 1999 నుంచి ప్రారంభమైంది. ఇక నాటినుంచి ఏటేటా లాభాలు ఆర్జిస్తూ ఉద్యోగులకు కంపెనీ లాభాల్లో రాష్ట్రప్రభుత్వం అంగీకారంతో వాటా శాతం పెంచుతూ ముందుకు సాగుతుంది సింగరేణి.సిఎండిగా తొలి ఏడాది లక్ష్యం సాధన, ఉద్యోగులకు భారీగా లాభాల బోనస్ 2024 జనవరిలో అప్పటివరకు సంస్థ డైరెక్టర్‌గా కొనసాగుతున్న బలరాం నాయక్ (ఐఆర్ఎస్)ను సింగరేణి సిఎండిగా ఎంపిక చేసింది కాంగ్రెస్ సర్కార్. అప్పటికే డైరెక్టర్‌గా సంస్థ అభివృద్ధికి లక్ష్యసాధనకు తీవ్రంగా కృషిచేసిన బలరాం నాయక్ నాయకత్వంలో తొలి ఏడాదిలోనే సింగరేణి సంస్థ 2023 2024 ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడమే కాక భారీగా లాభాలను ఆర్జించింది. రూ. 4701 కోట్ల నికర లాభాలు ఆర్జించి అందులో రూ. 2289 కోట్లు సంస్థ విస్తరణకు పక్కకుపెట్టి మిగిలిన రూ. 2412 కోట్లలో 33% ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వ అంగీకారంతో లాభాల బోనస్ చెల్లించింది.2023– 2024 ఆర్థిక సంవత్సరం కేవలం మూడు నెలలు సిఎండిగా ఉన్నా ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధనలో కీలకంగా వ్యవహరించిన బలరాం నాయకత్వంలోని సింగరేణి సంస్థ 2024– 2025 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నులను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించింది. కాగా వాతావరణ ప్రతికూల పరిస్థితులు ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ప్రారంభంలో ఆటంకాలు ఎదురయ్యాయి. ఉత్పత్తి కీలకమైన ఓపెన్ కాస్ట్ గనుల్లో చాలారోజులు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడం, సరైన వర్కింగ్ ప్లేస్‌లు లేకపోవడంతో కేవలం 69.01% మాత్రమే ఉత్పత్తిని సాధించింది. సత్ఫలితాలు ఇచ్చిన సిఎండి బలరాం క్షేత్రస్థాయి పర్యటనలు ఈసారి బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యసాధనలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు ఆర్థిక సంవత్సరం చివరి దశలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ స్వయంగా రంగంలోకి దిగారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించారు. నేరుగా ఉద్యోగుల వద్దకే వెళ్లి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకొని ఉత్పత్తి లక్ష్యసాధన తద్వారా సంస్థ మనుగడపై అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తి నింపారు.ఆయన క్షేత్రస్థాయి పర్యటనల సత్ఫలితాల కారణంగానే సంస్థ టార్గెట్ 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి ఆమడ దూరంలో ఉండాల్సిన పరిస్థితి నుంచి 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో దాదాపుగా 96% ఉత్పత్తి సాధించిగలిగింది. బొగ్గు ఉత్పత్తిలో కొద్దిగా వెనుకబడ్డప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం లాభాలలో విషయంలో ఎలాంటి డోకా లేదు. గత ఆర్థిక సంవత్సరం రూ. 4701 కోట్లు లాభాలు రాగా, ఈసారి అంతకు మించి 5వేల కోట్ల పైనే సంస్థ లాభాలు ఆర్జించనున్నట్లు అందులో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా సింగరేణి ఉద్యోగులు భారీగా లాభాల వాటా పొందనున్నట్లు అంచనా.రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో సింగరేణి విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంపూర్ణ సహకారాలతో సింగరేణికి రావాల్సిన బకాయిలలో రూ. 1200 కోట్లు సాధించడమే కాకుండా సంస్థ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారు బలరాం నాయక్. 2016 లోనే నైనీ బ్లాకు వేలంలో దక్కించుకొని ప్రారంభానికి మీనమేషాలు లెక్కిస్తున్న దశలో స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరిపి స్వల్పకాలంలోనే అన్ని రకాల అనుమతులతో ఇటీవలే ప్రారంభించారు. ఏటా కోటి టన్నుల ఉత్పత్తి లక్ష్యసాధనతో దాదాపుగా 38 ఏళ్లు నైనీ బ్లాక్ కొనసాగునుంది. సింగరేణి పరిధిలో ఇంకా 150 ఏళ్లకు సరిపడ బొగ్గు నిక్షేపాలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఇతర బ్లాక్స్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాక్‌లు వేలంలో దక్కించుకొని సంస్థ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం


Dada Saheb Phalke Award

సమకాలీన సమాజంలో సినిమా ఒక అత్యంత ప్రాముఖ్యత గల అంశం. అనాదిగా ప్రదర్శిత మౌతున్న కళారూపాలు, నాటకాలు, నృత్యాలు, కథాకాల క్షేపాలు, బొమ్మలాటలు, కవితలు వంటి ఎన్నో కళలను ఒకటిగా మేళవించి, ఒకే సమయంలో ప్రేక్షకుల ముందుంచగల అపూర్వ సృష్టి సినిమా. ఇది పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం వల్లనే సాధ్యమయ్యింది. భారత దేశంలో చలన చిత్ర చరిత్రతో దాదా సాహెబ్ కు విడదీయరాని బంధం, అను బంధం ఉన్నాయి. 1904లో మొట్ట మొదటిసారి భారతదేశంలో "విదేశాలనుండి తెచ్చిన The Life of Christ ' (క్రీస్తు జీవితం) అనే చిత్రాన్ని ఒక చేతితో త్రిప్పే ప్రొజెక్టర్‌పై చూపించారు. ఆ సినిమాను మళ్ళీ మళ్ళీ చూసిన దాదాసాహెబ్ ఫాల్కేలో స్వయంగా సినిమా తీయాలనే కోరిక బలపడింది. ' ABCD of Cinematography ' అనే పుస్తకాన్ని ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశాక, 1912లో ఇంగ్లాండు వెళ్ళి దాదాసాహెబ్ ఒక కెమెరాను ఇతర పరికారాలనూ కొని వాటిని ఉపయోగించడం నేర్చుకొన్నాడు. వాటితో ఆయన 1912లో తీసిన 'రాజా హరిశ్చంద్ర' భారతదేశపు మొదటి చలనచిత్రం. ఇది 1913 మే 17న విడుదల అయ్యింది. భారత దేశంలో చలన చిత్ర రంగం ఆవిష్కారానికి ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. అలా ఒక అంకిత స్వభావుడి అరుదైన కృషి, జిజ్ఞాసల ఫలితంగా భారత దేశంలో సినీ చరిత్ర ప్రారంభం అయింది. సంగీతం, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, మాజిక్, మౌల్డింగ్ వంటి అనేక రంగాలలో ఆరితేరిన ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే భారతీయ చలనచిత్ర పితా మహుడు కాగలిగాడు.

దాదా సాహెబ్ ఫాల్కేగా గణుతికెక్కాడు.

దాదాసాహెబ్ ఫాల్కే శతజయంతి సందర్భంగా 1969 లో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారతీయ సినిమా రంగంలో గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. భారతీయ చిత్ర వికాసంలో ఎనలేని కృషి చేసి, అద్భుత ప్రతిభా పాటవాలను కనబరిచే అతి కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే లభించే గౌరవం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. ఒక సంవత్సరానికి సంబంధించిన పురస్కారం మరుసటి ఏడాది చివర్లో ఇచ్చే జాతీయ సినిమా అవార్డుల తోపాటు ఇస్తారు.నటీనటులు, సంగీత దర్శకులు, ఛాయాగ్రాహకులు, నేపథ గాయకులు, పాటల రచయితలు, దర్శకులు, నిర్మాతలు అలా చలన చిత్రాభివృద్ధికై విశిష్టంగా కృషి చేసిన ఎవరైనా ఈ అవార్డుకు అర్హులే. అంతటి విశిష్ట సేవ చేసిన చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే పొందే బిరుదు ఈ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు.

1969లో మొట్టమొదటి సారిగా ప్రకటించిన ఈ పురస్కారాన్ని నటీమణి దేవికా రాణికి అంద చేశారు. ఆ తర్వాత కాలంలో పృథ్వీ రాజ్ కపూర్, రూబీ మేయర్స్, బి.యన్ సర్కార్ లాంటి వాళ్ళకు ఈ అవార్డ్ అందచేశారు. కానీ మొట్టమొదటగా ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారు బియన్ రెడ్డిగా పిలవబడే బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి. తెలుగు వారే కాదు భారతదేశం గర్వించదగ్గ సినిమా లైన "మల్లీశ్వరి", "బంగారు పాప" లాంటి అత్యుత్తమ సినిమాలు రూపొందించిన బి.ఎన్.రెడ్డి సోదరుడైన మరో బి.ఎన్ రెడ్డి కూడా ఈ పురస్కారాన్ని పొందడం విశేషం. బిఎన్ రెడ్డి లతో పాటు ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారిలో పైడి జైరాజ్, ఎల్వీ ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, డి.రామా నాయుడు, కె. విశ్వనాథ్ ఉన్నారు. సత్యజిత్ రే, అదూర్ గోపాల కృష్ణన్, మృణాళ్ సేన్, శ్యాం బెనగల్, తపన్ సిన్హా, శాంతారాం, హృషికేష్ ముఖర్జీ లాంటి దర్శకులు, శివాజీ గణేశన్, దిలీప్ కుమార్, రాజ్ కుమార్ లాంటి నటులు, మన్నాడే, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే లాంటి నేపథ్య గాయకులు ఈ అవార్డు గ్రహీతలుగా ఉన్నారు.

1969లో నటి దేవికా రాణితో ప్రారంభించిబీ 1970లో బి.ఎన్.సర్కార్, నిర్మాతబీ 1971లో పృథ్వీరాజ్ కపూర్, నటుడుబీ1972లో పంకజ్ మల్లిక్, సంగీత దర్శకుడుబీ 1973లో సులోచనబీ1974లో బి.ఎన్.రెడ్డి, దర్శక నిర్మాతబీ1975లో ధీరేన్ గంగూలీ, నటుడుబీ1976లో కానన్ దేవి, నటిబీ1977లో నితిన్ బోస్, దర్శకుడుబీ1978లో ఆర్.సి.బోరల్, స్క్రీన్ ప్లేబీ1979లో సోహ్రాబ్ మోడి, దర్శకనిర్మాతబీ 1980లో పైడి జైరాజ్, దర్శకుడు, నటుడుబీ 1981లో నౌషాద్, సంగీత దర్శకుడుబీ 1982లో ఎల్.వి.ప్రసాద్, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1983లో దుర్గా ఖోటే, నటిబీ 1984లో సత్యజిత్ రే, దర్శకుడుబీ 1985లో వి.శాంతారాం, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1986లో –

బి.నాగిరెడ్డి, నిర్మాతబీ1987లో రాజ్ కపూర్, నటుడు, దర్శకుడుబీ1988లో అశోక్ కుమార్, నటుడుబీ1989లో లతా మంగేష్కర్, గాయనిబీ 1990లో – అక్కినేనినాగేశ్వర రావు, నటుడుబీ 1991లో భాల్జీ ఫెండార్కర్, గాయకుడు, సంగీత దర్శకుడుబీ1992లో భూపేన్ హజారికా, గాయకుడు, సంగీత దర్శకుడుబీ 1993లో మజ్రూహ్ సుల్తాన్‌పురి, పాటల రచయితబీ1994లో దిలీప్ కుమార్, నటుడు, గాయకుడుబీ 1995లో రాజ్ కుమార్, నటుడు, గాయకుడుబీ1996లో శివాజీ గణేశన్, నటుడుబీ 1997లో ప్రదీప్, పాటల రచయితబీ1998లో బి.ఆర్.చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ 1999లో హృషీకేష్ ముఖర్జీ, దర్శకుడుబీ 2000 లోఆషా భోంస్లే, గాయనిబీ2001లో యష్ చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ2002లో దేవానంద్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2003లో మృణాల్ సేన్, దర్శకుడుబీ2004లో అదూర్ గోపాలక్రిష్ణన్, దర్శకుడుబీ 2005లో శ్యాం బెనగళ్, దర్శకుడుబీ 2006లో తపన్ సిన్హా, దర్శకుడుబీ 2007లో మన్నా డే, గాయకుడుబీ 2008లో వి.కె.మూర్తి, ఛాయా గ్రాహకుడుబీ 2009లో డి.రామానాయుడు, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 2010లో కైలాసం బాలచందర్, దర్శకుడుబీ 2011లో సౌమిత్ర చటర్జీ, నటుడుబీ 2012లో ప్రాణ్, నటుడుబీ 2013లో గుల్జార్, నటుడుబీ 2014లో శశికపూర్, నటుడుబీ 2015లో మనోజ్ కుమార్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2016లో కె.విశ్వనాథ్, నటుడు, దర్శకుడు,


రామ కిష్టయ్య సంగన భట్ల...

నిర్మాతబీ 2017లో వినోద్ ఖన్నాబీ2018లో అమితాబ్ బచ్చన్‌బీ 2019లో రజనీకాంత్, 2020లో ఆశా పరేఖ్, 2021లో రజనీకాంత్, 2022లో వహీదా రెహమాన్, 2023లో రేఖ, 2024లో షా రుఖ్ ఖాన్

# అక్షయ ఫలాన్ని ఇచ్చేది తృతీయ

హిందువుల పండుగలలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నది అక్షయ తృతీయ. వైశాఖ శుద్ధ తృతీయ నాడు చేసే దానాలు దేవతల, పితృదేవతల గురించి చేసే పూజలు, అక్షయ ఫలాన్ని ఇస్తాయని, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. తీర్థ స్నానం, తిలలతో పితృ తర్పణం, ఘట దానం, దైవ పూజలు, ఈ దినాన దానం చేయడం అనాదిగా ఆచరణలో ఉంది. నదీస్నానం దానం, తపం, శ్రాద్ధం, హోమం చేయాలని వ్రత గ్రంథాలలో ఉంది. అక్షయ తృతీయనాడు పెరుగు అన్నం, విసనకర్రలు, గొడుగులు, పాదుకలు, చెప్పులు, ఉద కుంభం, మున్నగు వాటిని దానం చేయాలని చెప్పబడింది. ఎండలు మెండుగా ఉండే వైశాఖ మాసంలో కుండలలో, జాగ్రత్తగా పెట్టిన నీటిని త్రాగితే, దాహ శాంతి కరంగా ఉండగలదని, మతపెద్దల నిర్ణయానుసారం, నీటితో నిండిన పాత్రలను, కుండలను ( ఉదకుంభ) దానం చేయడం ఆచారంగా మారింది. ఈ రోజున, విష్ణుపూజ లక్ష్మీ నారాయణ రూపంలో చేయాలని, పురుషార్థ చింతామణి యందు పేర్కొనబడింది. గౌరీ పూజ గౌరీ వ్రతం పేరున పూజ చేయడం కొన్ని ప్రాంతాలలో, ఆలయాలలో ఆచారంగా ఉంది. ఆహవనీయ, గార్హపత్య, దక్షిణములు అనబడే త్రేతాగ్నులు పూజింపబడిన కాల మగు 196 వేల మానవ సంవత్సరాల క్రితం త్రేతా యుగానికి, ఇది తొలి రోజుగా, యుగాదిగా భావించబడుతున్నది. వైశాఖ శుక్లపక్ష తదియ బలరామ జయంతిగా పంచాంగాలు పేర్కొంటున్నాయి. తాటిచెట్టును కేతనం మీద నిలుపుకొని, తమకు సాధనమైన, నాగలిని ఆయుధంగా కలిగి, తమను హర్ష కులుగా చేసిన, బలరాముని జయంతి దినమైన, అక్షయ తదియ తెలుగునాట కర్షకుల కార్యకలాపాలకు, ముఖ్య కేంద్రంగా మారింది. అందుకే ఈ ప్రాంతం కర్షకులు, తమ పొలాలలో గృహస్తులు తమ పెరళ్ళలో, ఏ రోజున కూర పాదులు కట్టడం కూడా సనాతన ఆచారంగా మారింది. మహాలక్ష్మికి ప్రీతిపాత్రమైన, అక్షయ తృతీయ నాడు బంగారం కొనుగోలు చేసి, దాచి ఉంచితే, సంపద ఇతోధికంగా వృద్ధి కాగలదనే విశ్వాసంతో,



అక్షయ తృతీయ రోజున, బంగారం కొనడం సాంప్రదాయంగా ఆచరించ బడుతున్నది. "వైశాఖే మాసి రాజేంద్ర, శుక్ల పక్ష తృతీయ కా: అక్షయాసా తిథి: ప్రోక్తా కృత్తికా రోహిణీ యుతా:

అక్షయ తృతీయ సోమ లేదా బుధవారాల్లో అయితే విశిష్టమని, కృత్తిక రోహిణీ నక్షత్రముతో కూడి ఉన్నది అయితే, పర్వం అతి ప్రశస్తం అని భావన. ఈ పర్వం పూర్వాహ్న వ్యాపిని అనీ, వ్రత రాజము చెపుతున్నది. ఇది ఒక గొప్ప పుణ్య దినంగా భావించ బడుతున్నది. ఈనాడు నదీస్నానం, సకల పాప విమోచన కరమని, ఒక పూట భోజనం చేయాలని భక్తుల విశ్వాసం. లక్ష్మి సహిత నారాయణుని, గౌరీ సహిత త్రిలోచనుని, పూజించడం శ్రేష్ఠం తరంగా చెప్పబడింది. పూజ సమయంలో విసనకర్రలు, లడ్డూలు పంచితే వైకుంఠాన్ని, శివ లోకాన్ని పొందగలరని శాస్త్ర వచనం.

:: అక్షయ తృతీయ విశిష్టతలు ::

మన పురాణాలు, పండితులు చెబుతున్న అక్షయ తృతీయ విశిష్టతలు ఎన్నో ఉన్నాయి.

ఈ రోజే మహా విష్ణువు ఆరవ అవతారమైన పరశురాముని జననం.ఈ పవిత్ర దినానే త్రేతాయుగం ప్రారంభమైనదని పండితుల మాట.

గంగమ్మ భువిపై ఉద్భవించిన రోజు ఈ రోజే. అక్షయ తృతీయ నాడే వ్యాస మహర్షి "మహా భారతం" పవిత్ర గ్రంథాన్ని రచన పారంభించిన రోజు.

ఈ రోజే అమ్మ "అన్నపూర్ణ దేవి" అవతరించిన రోజు.అక్షయ తృతీయ పవిత్ర దినాన్నే కుబేరుడు శివానుగ్రహాన్ని పొంది మహలక్ష్మి ద్వారా అనంత సంపదను పొంది సంరక్షకుడిగా నియమింప బడ్డాడు.

శ్రీకృష్ణుడు ద్రౌపదిని దుశ్శాసన దుశ్చర్య నుండి కాపాడిన దినం. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడైన కుచేలుడు తెచ్చిన అటుకులను ఆరగించి అపార సంపదను అనుగ్రహించిన రోజు.

సూర్య భగవానుడు అజ్ఞాత వాసంలో పాండవులకు "అక్షయపాత్ర"ను ఇచ్చినరోజు.ఆదిశంకరుల వారు ఓ పేద వృద్ధ జంట లబ్ది కోసం సృష్టిలో తొలిసారి "కనకధారాస్థవం" స్తుతించిన రోజు.ఈ పవిత్ర దినానే, దివ్య క్షేత్రం "బద్రీనాథ్" ఆలయ ద్వారాలు 4 నెలల దర్శన విరామం తర్వాత, పునః దర్శనార్థమై తెరుచుకో బడతాయి. ఏ ఏటికా ఏడు ఒడిషా పూరి రథయాత్ర సంబరాల కొరకు నిర్మించే రథ నిర్మాణం ప్రారంభించే రోజు. ఈరోజే సింహాచలం దివ్యక్షేత్రంలో సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం మరియు చందనోత్సవం ప్రారంభపు రోజు.బృందావనం లోని బంకే బిహరి ఆలయంలో, శ్రీకృష్ణుని పాదాలను దర్శించుకొనే అవకాశం ఒక్క అక్షయ తృతీయ రోజునే దక్కుతుంది. రామ కిష్టయ్య సంగన భట్ల...

# లింగాయత మత స్థాపకుడు.....బసవేశ్వరుడు



సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు. హైందవ మతాన్ని సంస్కరించి, లింగాయత ధర్మాన్ని ఆయన స్థాపించారు. బసవేశ్వరున్ని (1134%–%1196) బసవన్న, బసవుడు అని, విశ్వగురు అని పిలుస్తారు. వైదిక కర్మలంటే చిన్నతనం నుంచే ఆయనకు నచ్చేది కాదు. కర్ణాటకలోని బాగేవాడి జన్మస్థలం. తండ్రి మాదిరాజు, తల్లి మాదాంబ. చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అవగతం చేసుకున్న బసవనికి కర్మకాండపై విశ్వాసం పోయింది.

బసవనకు – ఎనిమిదవ యేటనే తండ్రి ఉపనయనము చేయ నిర్ణయించగా, తాను కర్మ బంధనములను త్రెంచుటకై జన్మించానని, ఉపనయనము చేయుట వలదని వారించి, తల్లిదండ్రులను వదలి, కూడల సంగమ అనే పుణ్యక్షేత్రం చేరి, బసవుడు అక్కడ వేంచేసియున్న సంగమేశ్వరుణ్ణి నిష్టతో ధ్యానించారు. దేవుడు కలలో కనిపించి బసవనికి అభయ మిచ్చాడని, దేవుని ఆనతి మేరకు, మంగళవాడ (కళ్యాణ పురం) చేరుకున్నారని చెపుతారు. ఆయన 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన, బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి, రాజు భాండాగారానికి ప్రధాన అధికారియై, భండారీ బసవడుగ ఖ్యాతినొందారు. సామర్థ్యం, నిజాయితీతో, ఆయన బిజ్జలుని ప్రధానామాత్యుడిగా ఉన్నత పదవి పొందారు. ఒక వైపు రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూనే, బసవన్న వచన సాహిత్యంతో, ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేసారు. ఆయన బోధనల లోని సమదృష్టి ఎందరినో ఆకర్షించింది. వీరశైవ మతానికి తిరిగి పట్టం కట్టిన బసవని ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి, ఆంధ్రదేశం లోను వ్యాపించింది. ప్రతిరోజు లక్షా తొంభై ఆరువేల మంది జంగములకు, మృష్టాన్నములతో అర్చించి, అనంతరం తాను భుజించేవాడని చెపుతారు. బసవడు తన ఉపదేశాలు ప్రజలకు అందు బాటులో ఉండే రీతిగా వచనాలు రాశారు. వీటిలో సూక్ష్మమైన తత్త్వం సులువుగా బోధపడేది. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది. ఆయన మొత్తం 64 లక్షల వచనాలు కూర్చినట్లు ప్రతీతి. కానీ, ఈనాడు కొన్ని వేలు మాత్రమే మనకు లభ్య మవుతున్నాయి. బసవేశ్వరుడు స్థాపించిన 'అనుభవ మండపం' ఇప్పటి పార్లమెంటు తరహాలో వుండేది. అక్కడ అన్ని రకాల కులాలు, జాతులు తమ సమస్యలు వినిపించేవారు. ఆయన తన చేతుల మీదుగా ఒక వర్ణాంతర వివాహం జరిపించగా, అది ఆనాటి సంప్రదాయ వాదులకు నచ్చక, తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది. నూతన దంపతులు హత్యకు గురైనారు. ఈ సంఘటన బసవుని హృదయాన్ని కలచివేసింది. తన అమాత్య పదవిని వదలి, బసవేశ్వరుడు కూడలి సంగమేశ్వరుని సన్నిధికి చేరి, కొంతకాలానికి ఆయనలో లీనమైపోయారు. బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో "లింగాయత ధర్మం"గా స్థిరపడింది. పాల్కురికి సోమనాథుడు తెలుగులో "బసవపురాణం" రాశారు. హైందవ మతాన్ని సంస్కరించిన ముఖ్యులతో ఆయన ప్రముఖులు. సర్వేశ్వరుడు, శివుడిని మించిన వాడులేడన్న విశ్వాసంతో, శివతత్వ ప్రచారానికి పూనుకున్నారు. అలా లింగాయత మతానికి బీజాలు వేశారు. శివుడంటే ఒక కనిపించని శక్తి అని విగ్రహారాధనను వ్యతిరేకించారు.

"బసవని ఉపదేశాలు":

.. మనుషులందరూ ఒక్కటే. కులాలు, ఉపకులాలు లేవు. ఆహారం, ఇల్లు, బట్ట, జ్ఞానం, వైద్యం ఇవి మానవుని కనీస హక్కులు. శివుడే సత్యం, నిత్యం. శివునికి రూపం లేదు. శివుని పేరిట పురాణాలు అసత్యం. విగ్రహారాధన కూడదు. దేహమే దేవాలయం. వాస్తు, జ్యోతిష్యం అసత్యాలు. స్త్రీ పురుష భేదం లేదు. శ్రమను మించిన సౌందర్యం లేదు. భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం. దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు.వేదాలు, పురాణాల తిరస్కరణ, యజ్ఞ యాగాలు, పూజలు, మూఢనమ్మకాలు. స్వర్గ నరకాలు అబద్ధం. దొంగలింపకు, హత్యలు చేయకు...అబద్ధాలాడకు, కోపగింపకు, ఆత్మస్తుతి పరనిందల విడువు.

అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మేంద్ర స్వామి భావాల్లో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుడే కారణం అంటారు.

కాయమే (శరీరం) కైలాసమని చాటి, శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకు వచ్చారు. బసవేశ్వరుని దివ్య జీవిత గాథను పాల్కురికి సోమనాధుడు రచించిన 'బసవ పురాణం' తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయింది. బసవన్న సిద్ధాంతాలను తప్పుగా ప్రచారం చేసి కొంతమంది వీరశైవ మఠాధిపతులు లింగాయతులను మళ్లీ గుడిగుండారాల వైపు, మూఢ నమ్మకాల వైపు నడిపించారు. ఎం.ఎం.కలబర్గి బసవన్న మీద ఎంతో పరిశోధన గావించి, ఆయన సిద్ధాంతాలను మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆయన రచించిన ఐదు సంపుటాల "మార్గ" అనే కావ్యం సంచలనం సృష్టించింది. హిందూ సంప్రదాయ వాదుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. ఆ తర్వాత లింగాయత ధర్మాన్ని, ప్రత్యేక మతంగా గుర్తించాలని పోరాటం పెరిగింది. కర్ణాకలో ప్రస్తుతం ఇది సాకారం అయింది. బసవన్న కార్ల్ మార్క్స్ కన్నా ముందే సమానత్వం, సోషలిజం కోసం పోరాటం చేసారు. రాజ్యాంగ రచనా సమయంలో, అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజలింగప్ప, బసవన్న గురించి, అంబేద్కర్ కు చెప్పినప్పుడు.. అంబేద్కర్ ఆశ్చర్య పోయారట. ఇంత గొప్ప ఆలోచనలు వున్న వ్యక్తి కర్ణాటకకే, ఎందుకు పరిమితం అయిపోయారా అని. ఆయన వచనాలను ప్రపంచానికి పరిచయం చేయకుండా కన్నడిగులు ఈ దేశానికి అన్యాయం చేసారని బాధ పడ్డారట. బిజ్జలుడు బసవనను సకల నియోగాధ్యక్షునిగా చేసినట్లు సోమనాధుడు పేర్కొన్నాడు. రాజకీయముగా ఈ ఉద్యోగము బసవనకు వీరశైవ మత వ్యాప్తికి చాలా తోడ్పడింది. బసవన క్రీ.శ.1168లో హత్య గావించబడే నని కొందరు చరిత్రకారులు రాశారు. అయితే ఆయన క్రీ.శ.1196 వరకు జీవించెనని, పలు శాసనములు ఆధారములుగా కలవు. క్రీ.శ.1168లో బిజ్జలుడు వేయించిన శికారిపురి శాసనమున, ఆయన తన కుమారుడైన రాయ మురారి సోనిదేవుని గద్దెనెక్కించి తాను రాజపదవిని త్యజించినట్లు, తాను రచించిన రాజ్యతంత్రము నందు కలదు.పలువురు ఆంధ్ర కవులు బసవనను ప్రశంసించారు.

పోతన "వీరభద్ర విజయమున" బసవుని స్తుతించుటయేగాక, ఆయన వచనములను కూడా అనుసరించినట్లు సాహితీ పరిశోధకుల అభిప్రాయం. "కలియుగంబున కల్యాణ కటక నగరి నాదు భక్తుండు బసవర నాధుడొకండు". అని శ్రీనాథుడు బసవుని ప్రశంసించారు.

## ఆరోగ్య భారత్ - సంపన్న భారత్

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్ పథకం" ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయ్యింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడు లక్షల భారతీయ అట్టడుగు వర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏ చక్కని పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా "సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్ని రాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి. ఆయుష్మాన్ భారత్ పథక పక్షోత్సవాలు/దినోత్సవం: అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టుడుకుతున్న వర్గాలకు ఆ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏట 30 ఏప్రిల్ రోజున "ఆయుష్మాన్ భారత్ దివస్/దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు "ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలు/పక్వాడా" జరుపుకోవడం 2019 నుంచి ఆనవాయితీగా మారింది. 2025 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ ఆరోగ్య సురక్ష – అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అభాగ్యులను ఈ పథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కు అని, అది విలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం, పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం, వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్య సిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించడం కొనసాగడం సంతోషదాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55 కోట్ల లబ్ధిదారులను ఈ పథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5 లక్షల కుటుంబాలు, 40 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కీళ్ల మార్పిడి, బైపాస్ సర్జరీ లాంటి వైద్య చికిత్సలు కూడా ఈ పథకం కిందకు చేర్చబడ్డాయి.

# ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) ఆరుగాలం కష్టపడి చెమటోరిచ్చి రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడమే లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండలంలోని రంగాపురం గ్రామంలలోని శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్ర%శీ%ను సంఘం అధ్యక్షుడు తక్కెలపల్లి బాబురావు తోపాటు సంఘం సభ్యులు నాయకులు రైతుల సమక్షంలో కొనుగోలు కేంద్ర%శీ%ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు కల్లాల వద్దనే వరి ధాన్యమును ఆరబోసుకొని వరి ధాన్యంలో చెత్తా చెదారం తాలు పొల్లు లేకుండా శుభ్రం చేసుకోని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వచ్చిన వెంటనే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అట్టి రైతు వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధర బోనస్తో కలిపి కొనుగోలు ఇన్చార్ కొనుగోలు చేస్తారని రైతులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి టి శ్రీనివాస్, సంఘ%శీ% బాధ్యులు కార్యదర్శి మాచర్ల నరేష్, ఉపాధ్యక్షులు బందరపు శ్రీనివాస్, కోశాధికారి పొద్దుటూరు వాసుదేవ్, సహకార్యదర్శులు మాచర్ల శ్రీను, చిట్టబోయిన ప్రవీణ్, సంఘ%శీ% సభ్యులు పెద్దలు మాచర్ల కొమ్మలు, మిరాల సోమయ్య, పిండి కుమార్, పులి పెద్ద వీరయ్య, శరభయ్య, దేగల సదయ్య, తాళ్ల కొమ్మలు, కునమల కట్టస్వామి, కోమండ్ల నారాయణరావు, యాకూబ్ అలీ, కందిక యాకయ్య, వేములపల్లి రవి రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు మంగళవారం కాళేశ్వరం లోని విఐపి ఘాట్ లో సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి..

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...
## నిరంతర సాధనే విద్యార్థుల విజయానికి తొలిమెట్టు...
## సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు




కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రామక్రిష్ణ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో మొదటి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు విగమ 2025 వేడుకలను స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు నిరంతర సాధన విద్యార్థుల విజయానికి తొలిమెట్టు అన్నారు విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఈ సమయంలో మనము ఎంచుకున్న లక్ష్యాలే మనల్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తాయన్నారు కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు మీరు ఎంచుకున్న లక్ష్యమే మీకు మీ కన్నా తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి గుర్తింపు తెచ్చేలా నడుచుకోవాలన్నారు నేటి యువతే రేపటి తరానికి ఆదర్శమని కావున మీరు ఎంచుకునే లక్ష్యాలు కాబోయే యువతకు ఆదర్శంగా ఉండాలని కోరారు ప్రతి ఒక్కరూ తమ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం కృషి చేయాలన్నారు దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని కావున యువత సన్మార్గంలో నడిచి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హమాలీ సంఘం కు 10 వెలు పీ శ్రీనివాస్ రెడ్డి అందజేత...



రాయపర్తి ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామంలో స్థానిక ఎస్సి కాలనీ లో హమాలీ సంఘము కు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు హమాలి సంఘానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేత ఆకుల రంగారెడ్డి, ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షు సురేందర్ రాథోడ్, ఎలమంచి శ్రీనివాసరెడ్డి, మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, కోల సంపత్, గజవల్లి ప్రసాద్ , గాడి పెల్లి రాములు, హమాలీ సంఘము నాయకులు సంకినేని దాశరథ, తాటికాయల వెంకన్న, గబ్బేట ప్రవీణ్, జిల్లా రాజు, గబ్బేట రాజు, కుమార్, మచ్చ సూరి, పవన్, గాడిపెల్లి రాజు,సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు ఏండకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## మున్సిపల్ వర్కర్స్ కు మధ్యాహ్నం భోజనం. బోగి సువర్ణ సురేష్.



వరంగల్ ఈస్ట్ ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) వేసవి కాలం కావడం వలన మున్సిపల్ సిబ్బందికీ ఒక్కపూట పని అమలుచేస్తూ వారికి మధ్యాహ్నం భోజనం సౌకర్యం కూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం తో మంగళవారం ఖిలా వరంగల్ 37వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ కార్మికులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్బంగా కార్మికులను ఉద్దేశించి కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ వేసవి కాలం కావడం వలన ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్పొరేషన్, ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఒక్కపూట పని విధానం ఏర్పాటు చేయడం తో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేసిందని. కార్మికులకు ఎండనుండి రక్షణ కోసం టోపీలు కూడా అందించిందని. అలాగే కార్మికులు తగిన జాగ్రతలు తీసుకొని పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, నాయకులు బెడదా వీరన్న, సంగరాబోయిన రాజేష్, కిరణ్, గిరి, రాజు లతో పాటు జవాన్లు అఖిల్, శ్యామ్, దశరద్ మరియు కార్మికులు అందరు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో దివ్యాంగులు కు ఉచితంగా వీల్ చైర్ పంపిణీ



వరంగల్ ఈస్ట్ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) బొగ్గరపు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ఉర్సు అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పుణ్య దంపతులు మద్ది సందీప్ కుమార్, వీరి కుమార్తె సాన్వి దాతల సహాయంతో తిరుపతి అనే నిరుపేద ఫ్లోర్ వాకర్ దివ్యాంగునికి ఉచితంగా వీల్ చైర్ ఇవ్వడం జరిగింది. అనంతరం దివ్యాంగులు ఆ దాతలకు ఆ భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు కలిగించాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఇలా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని రామకృష్ణ , సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర నాయకులు ఎండి అజీమ్ , ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు బండి చక్రపాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు , దివ్యాంగులు పాల్గొన్నారు

# బొమ్మాపూర్ గ్రామంలో గ్రామ సభ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో రైతులతో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ గ్రామ సభ నిర్వహించారు మంగళవారం బొమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో చిన్న కాలేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ భూమి కోల్పోతున్న రైతుల వివరాలను వారి యొక్క పట్టా నెంబర్లు గ్రామసభలో చదివి వినిపించారు రైతుల యొక్క వివరాలు తప్పుగా నమోదైన విస్తీర్ణంలో తప్పుగా నమోదైన మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తెలిపారు భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని గ్రామసభలో రైతులకు వివరించారు అద్దే క్రమంలో గ్రామ సభలో చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించి గ్రామ ప్రజల నుండి అభ్యంతరాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమలో అసిస్టెంట్ ఇ ఈ పి. భరత్ ఆనంద్,సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి,గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఇరిగేషన్ అధికారులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# లిజమ్ములమ్మ అవ్వ దేవతను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులులి



(గద్వాల ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధ్రో లిమంగళవారం రోజు జమ్మిచెడు జమ్ములమ్మ దేవతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులకు జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జమ్మి చెడు జమ్ములమ్మ చాలా మహిమగల దేవత అని అన్నారు ఆతల్లి చూపులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరి మీద ఉండి ఈ సంవత్సరం వర్షాలు పుష్కలంగా పడి రైతులు ప్రజలంతా సుఖశాంతులతో ఉండే విధంగా ఉండాలని జమ్ముచేడు జమ్మలమ్మ దేవతను మొక్కుకున్నానని తెలిపారు అదే విధంగా గీతా కార్మికుల ఆరోగ్య దైవమైన అమ్మవారు గీతా కార్మికుల కుటుంబాలను వారి పిల్లలను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారులి

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమాయే ..?

## బిబిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్
## బి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమాయేనని వెంటనే అమలు చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని నారాయణపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం బీసీ లను ఉపయోగించుకొని అధికారం లోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైన కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయక పోవడం సిగ్గు చేటని అన్నారు. 57 శాతం ఉన్న బీసీ లను కాంగ్రె స్ పార్టీ చెప్పిన 42 శాతం రిజ ర్వేష్లన్ల ప్రకటించి అన్నింటిలో బీసీలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. స్వాతంత్రం సాధించి ఇన్ని సంవత్సరాలు కావస్తు న్న రాజ్యాధికారం లో బీసీ లకు సముచిత స్థానం లేకపో వడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మోసం చేసిందని విమర్శిం చారు. గత బి ఆర్ ఎస్ ప్రభు త్వం బీసీలకు ఉన్న రిజర్వేష న్లలో అప్పుడు కోత విధించి అధికారం కోల్పోయిందని ఇప్పుడు కాంగ్రెస్ అదే పల్లవి అందుకుంటున్నదని అన్నారు. మళ్ళీ అధికారం కోసం బీసీ రాగం ఎత్తుకుంటుందని అన్నారు. అంతేకాకుండా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి వంపి వదిలేసిందన్నారు. రిజర్వేషన్లు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నా అమలు చేయడం లేదని కేంద్రానికి వంపి బిసిలను మోసంచేసిందన్నారు. ఇలాంటి మోసాలని ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు గుర్తుంచు కోవాలని హితవు పలికారు.

# భూ భారతి చట్టం-2025 పై రైతులకు అవగాహన సదస్సు

## జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) అయిజ: భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం అయిజ మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్ర భుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్,నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు,వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని,ఏదైనా సమస్య పరిష్కారా నికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు భూభారతి చట్టం - 2025 ద్వారా రైతులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ,ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు.
భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గట్టు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, వాటిలో 90 శాతం సమస్యలను పరిష్కరించామని,మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,అర్ డి ఓ.శ్రీనివాస రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అలంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డేప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,అయిజ తహసీల్దార్ఎన్.జ్యోతి ,ఎంపీడీఓ. వెంకటయ్య, అయిజమండల వ్యవసాయశాఖ అధికారి జనార్ధన్,సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో గ్యాప్ వినియోగదారుల ఇబ్బందులు.?

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలకేంద్రంలో వంట గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో అవస్థలు ఎదుర్కొంటున్నామని వినియోగదారులు వాపోతున్నారు. మహాదేవపూర్ గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గ్యాస్ ఏజెన్సీ ద్వారా గత నాలుగు రోజులుగా గ్యాస్ సరఫరా జరగడం లేదని దీనితో వంట చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ గోదాం ఇంచార్జ్ సెలవు పై వెళ్లినట్లు దీంతో గ్యాస్ అందించడంలో గ్యాప్ ఏర్పడినట్లు సమాచారం. ఇదిలా ఉంటే గత నాలుగు రోజులుగా గ్యాస్ సరఫరా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల ఆంతర్యం ఏమిటోనంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇంతటి నిర్లక్ష్యానికి బాధ్యత వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుని వెంటనే గ్యాస్ సరఫరా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. ఈ విషయంపై గిరిజన సహకార సంఘం మేనేజర్ ను విలేకరులు వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

వుదయం



### ఐదు కోట్ల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి)అలంపూర్ పట్టణంలో 3వ వార్డులలో టి యు ఎఫ్ ఐ డి సి. నిధుల నుండి ఐదు కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే విజయుడు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ స్దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపనులను నాణ్యతతో నిర్మించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, అలంపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మనోరమ వెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, అలంపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, నాలుగోవ వార్డు నుండి షరఫ్ సైజ్ ఖాన్ సర్దార్, మూడవ వార్డు నుండి ఇంతియాజ్, పెద్ద ముక్తార్, నాగరాజు యాదవ్, కౌన్సిలర్లు నాయకులు షబ్బీర్ రుక్కు నాగభూషణ్, రఘు రెడ్డి, సుధాకర్, మద్దిలేటి, మురళి గౌడ్, సుదర్శన్, లోకేష్ గౌడ్, మహేష్, రాజేష్, మద్దిలేటి, శ్రీను, విజయ్, జగ్జీవన్ రజిని, బాబు, మహబూబ్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం కార్యక్రమాలకు 20 వేలు ఆర్థిక సహాయం చేసిన:సంకాపురం రాముడు



అలంపూర్ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ హిమాయత్ నగర్.లో.అక్షయ హోటల్.లో రాష్ట్ర అధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సుంచులింగన్న ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మీటింగులో రాష్ట్ర కమిటీతో పాటుగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు. కే ప్రసాద్ ఆచారి, ప్రధాన కార్యదర్శి. కే తిమ్మప్ప ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమానికి కళా పోషకాలు కళాభిమాని సహృదయులు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు ప్రస్తుత సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు పాల్గొనడం జరిగింది. సంకాపురం రాముడు రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహన కార్యక్రమాలకై రాష్ట్రకమిటీకి సహృదయంతో 20 వేల రూపాయలు.నగదుగా విరాళం ఇవ్వడం జరిగినది. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ వారి కళాభిమానానికి రాష్ట్ర కమిటీ వారు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సాయినగర్ లో నీటి సమస్య పరిష్కరించాలని వినతి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ సాయినగర్ దేవేందర్ నగర్ కాలనీలో సరిపడా మంచి నీటి సరఫరా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిజెపి బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ప్రసాద్ రాజు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం 1500ల జనాభాకి సరఫరా చేయగల పైపులైన్ గ్రామ పంచాయతీ ద్వారా వేశారని ఇప్పుడు కాలనీ జనాభా 5000 వరకు నివసిస్తున్నారని కొత్త పైప్ లైన్ పునరుద్ధరించాలని కోరారు. వాటర్ వర్క్స్ శాఖకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వల్ల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజల తరపున బిజెపి పోరాటాలు జరుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ సుమన్ రావు, నారాయణ మూర్తి, చెన్న రెడ్డి, సురేష్, గజ్జెల్లి సంతోష్, రాజు చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న ఎస్ బీఐ బ్యాంకులో మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్ కుటుంబ సభ్యులకు రూ..20 లక్షల ప్రమాద బీమా చెక్కును మంచిర్యాల రీజనల్ మేనేజర్ నితీష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన బంబడి సాయికుమార్ ఎస్ బీ ఐ బ్యాంకు లో ఖాతా కలిగి ఉన్నాడు. దాంతోపాటు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కోసం రూ.. వెయ్యి రూపాయలు చెల్లించాడు. అయితే మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని మృతి చెందాడు. దీంతో అతని పేరుపై క్లైమ్ చేయబడిన 20 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆనన్ హక్, అసిస్టెంట్ మేనేజర్ అశోక్, అనిల్ కుమార్, బ్యాంక్ సిబ్బంది శివకృష్ణ ,సత్యనారాయణ, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన



ఏప్రిల్ 29 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలంలో పర్యటించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమం ద్వారా పాతగంగారం పూసుకుంట గ్రామాలలో పలు చెరువులు పంటకాలువల మరమ్మతులకు శంకుస్థాపన చేశారు, అనంతరం మండల కేంద్రంలో గల రైతువేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఇరవై రెండు చెక్కులను లబ్ధిదారులకు అందించారు,అదేవిధంగా రాజుపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి మండలాల స్థాయి రాజుపేట సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ,మాజీ సర్పంచ్ కారం సుధీర్ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

**మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్**



రాయపర్తి ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పి ఏ మహేష్,సిగ్నేచర్ స్టూడియో ఉపేందర్ లా నిరాదరణమైన వాక్యాలను విలేకర్ల సమావేశంలోరాయపర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్త ఊరైన చర్లపాలెం తో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఝాన్సీ రెడ్డి రాకతో గుండెల్లో రైళ్లు పరిగెట్టిన దయాకర్ రావు ఆమె పౌరసత్వాన్ని అడ్డుకోవడంతో తన వారసత్వాన్ని (ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి) ఎన్నికల బరిలో దించి రాజకీయ ఉద్దండుగా గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావును మట్టి కరిపించిన విషయాన్ని జీర్ణించుకోలేని దయాకర్ రావు తన చెంచాలతో ఝాన్సీ రెడ్డి కుటుంబం పై నిందారోపణలు చేస్తున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కుట్రలు కుతంత్రాలతో అధినేతల పంచన చేరే దయాకర్ రావు.... ఇప్పుడు కూడా పాలకుర్తి నియోజకవర్గం లో మళ్లీ అటువంటి కుట్రలకు తన అనుచరులతో తెరతీస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. తాను పుట్టిన చర్లపాలెంలో ప్రజలందరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి గారు ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మర్చిపోయి మాట్లాడడం సరికాదన్నారు.రాజకీయ ప్రాబల్యం లేని కొంతమంది రాజకీయ నిరుద్యోగుల ను వెంటబెట్టుకొని కన్నతల్లి వంటి ఝాన్సీ రెడ్డి పై తిరుగుబాటు జెండా ఎగరవేస్తానంటే నీ పతనం నువ్వే మొదలు పెట్టుకుంటూ ఉన్నావన్న సంగతి మర్చిపోకు, దయాకర్ రావు ఓటమితో పూట గడవడం లేదని,తిరుపతి రేడ్డి ద్వారా జాన్సన్మ పి ఏ గా చేరిన మహేష్ ఈ రోజు కొలువులో నుండి పోగానే రాజకీయ కొలిమి రాజేయడం కోసం కుట్రలు పన్నుతున్నావు ? ప్రజాసేవయే పరమావధిగా అహర్నిశలు పాలకుర్తి ప్రజల బాగోగుల కోసం నిద్రాహారాలు మానుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేస్తున్న దయాకర్ రావు చెంచాలకు సరైన సమయంలో సరైన సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య, మండల ఉపాధక్షులు వల్లపు కుమారస్వామి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహమూద్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల నాయకులు తీగల సాయిలు,కాందికట్ల యాకయ్య,బన్నా నాయక్,నరసింహుల రా%శీ%మూర్తి,దేదావత్ రామ నాయక్,ఉబ్బని నవీన్,ఎల్లయ్య, కృష్ణాయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాశి స్విఫ్ట్ పై రైతు సమృద్ధి సదస్సు

**- రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్**



బెల్లంపల్లి, ఎప్రిల్29( వుదయం ప్రతినిధి) రాశి సీడ్స్ వారు పత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు హాజీపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. రైతులను ఉద్దేశించి రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ , టి ఎస్ ఎం ఐలయ్య మాట్లాడుతూ ప్రత్తి పంటలను ఆశించే చీడపీడలు, తెగుళ్ల పై అవగాహన కల్పించారు . అలాగే కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ ను రైతుల సమక్షం లో ఆవిష్కరించారు. గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించారు. రైతులు అబ్దుల్లా, కుమార్, వెంకటేష్, తిరుపతి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అనుకూలంగా ఉందని ,ఎకరానికి 14 నుంచి 18 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని గడ్డి లేని పంట పొందామని చెప్పారు . ఈ రకం రసం పీల్చే పురుగులను తట్టుకుని ,ప్రత్తి ఏరడానికి సులువుగా ఉందని, పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు . ఈ కార్యక్రమంలో 300 మంది రైతులు కంపెనీ సిబ్బంది బుచ్చయ్య, సాయికృష్ణ, ప్రవీణ్, సతీష్లు మరియు డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ రాజరాజేశ్వర ట్రేడర్స్ నగేష్,, డీలర్స్ కొమిరవెల్లి మల్లికార్జున ట్రేడర్స్, నర్మద ఫర్టిలైజర్,సాయి ట్రెడర్స్ పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించిన డీఈఓ



బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేస్తున్న టైలరింగ్ ను డిఈఓ యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ అత్యంత నాణ్యతగా చేయాలని సూచించారు.విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను సిద్ధం చేయాలని అన్నారు.

డీఈవో వెంట ఎంఈఓ మల్లేశం,జిల్లా సెక్టోరియల్ అధికారి చౌదరి, డిసిఈబి సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ సవరణ చట్టం

**జిల్లా బిజేపి మాజి అధ్యక్షు రామచంద్ర రెడ్డి**



అలంపూర్ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. వక్ఫ్ చట్టం వల్ల పేద ముస్లింలకు లాభం కలుగుతుందని తెలిపారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదని అన్నారు.ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్ధీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి,ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుందని అన్నారు. కానీ ఈ ఆస్తుల వల్ల ఏఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదు, కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపొయింది. నిరుపేద ముస్లిం లకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారు. వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతోంది, అమాయకులు నష్టపోతున్నారన్న విషయాలన్నీ కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు చేశారని తెలిపారు. 2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 8లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలిందని అన్నారు. కాశ్మీర్ ల పేహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలి,ఐఖ్యంగా ఉండాలి, ఉగ్రవాదాన్ని రూపుమాపాలాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ సవరణ కమిటీ బీజేపీ జిల్లా కన్వినర్ నాగేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, బీజేపీ అయిజ మండలం అధ్యక్షులు గోపాలకృష్ణ, నాగరాజు, నర్సింహులు లక్ష్మణ్ గౌడ్ , అచ్చుతా రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రులే మనకు దైవ స్వరూపులు...

**: బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు.**




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి),జన్మనిచ్చి మన జీవితాలను ఉద్దరించిన మన తల్లిదండ్రులే మనకు దైవస్వరూపులని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. మంగళవారం వారి తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి తల్లిదండ్రుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృ భూమి, జన్మనిచ్చిన తల్లి దైవం కంటే మిన్న అని మనం ఎంత గొప్ప స్థాయిలో ఉన్న దానికి కారణం మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే అని గుర్తుంచుకోవాలని మాతృదేవోభ, పితృదేవోభవ, అనే విషయాన్ని గుర్తుంచుకుని భౌతికంగా మన కళ్ళ ముందు ఉన్న తల్లిదండ్రులను గౌరవించడం, సన్మానించడం, పూజించటం మన వ్యక్తిత్వానికి నిదర్శనం అని తెలిపారు. తన కుటుంబం గురించి తెలియజేస్తూ తన తండ్రి పేరు రత్తయ్య అని గ్రామంలో మూడు సార్లు వార్డు సభ్యులుగా ఒకసారి గ్రామ ఉప సర్పంచ్ గా పనిచేసారని, ప్రజా సేవలో నిస్వార్థంగా పనిచేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని ఆ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రజలందరూ తన వసుదైక కుటుంబంగా భావించి తన జీవితాన్ని ప్రజా సేవకే సంపూర్ణంగా అంకితం చేసిన తన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోడీ ఆశయ సాధన కోసం రాజకీయాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. తన తల్లి పేరు రత్నమ్మ అని తన చుట్టు పక్కల వారు కుటుంబ, పిల్లల ఆహార అవసరాల కోసం ఏది అడిగినా కాదనకుండా ఇచ్చే మంచి నైజం తన తల్లి దని ఆమె నేర్పిన పరోపకార బుద్దే కారుణ్య వెల్ఫేర్ సొసైటీ స్థాపించడానికి కారణం అయిందని, అనేక మందికి ప్రయోజనకరంగా ఉండటం సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.జీవితకాలం పిల్లల కోసం వారి సుఖ సంతోషాలని త్యాగం చేసి కష్టపడి పెంచి వారిని ప్రయోజకులను చేస్తే పిల్లలు కొంతమంది వారిని నిర్లక్ష్యం చేయడం మనసుని కలచి వేస్తుందని అలాంటి వారికి కొంతమంది కైనా అండగా ఉండాలని, ఆశ్రమం కల్పించాలని త్వరలో కారుణ్య వృద్ధాశ్రమాన్ని కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యర్యంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నానని తెలిపారు.అనంతరం నిజాంపేట్ బస్సు స్టాప్ రోజూ నిర్వహిస్తున్న చలివేంద్రంలో సుమారు 600 మందికి పైగా ప్రజలకు ఉచిత మజ్జిగ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు కిరణ్, కమలాకర్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచకార్మికులారా ఏకంకండి



మరికల్ మండల ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి)కేంద్ర పరిధిలోని జిన్నారం గ్రామంలో 139 వ మే డ విజయోత్సవ సందర్భంగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు సిఐటియు ఉపాధ్యక్షుడు వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడే సందర్భంగా ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సరియైన వేతనం చెల్లించాలని కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని మరియు 1945లో ప్రారంభమైన ఫెడరేషన్ రైతు వ్యతిరేక చట్టాలను బిల్లులను ప్రభుత్వం వెంటనే నివారించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సరియైన ఉపాధులు కల్పించడం లేదని కార్మిక చట్టాలని అణిచివేస్తూ కార్మికులకు పని దినాలు కల్పించడం లేదని ఆయన అన్నారు మే డే సందర్భంగా పల్లెల్లో మండలాల్లో పట్టణంలో గల్లి గల్లి కార్మికుల మే డే సందర్భంగా పండుగ సందడి నెలకొల్పాలని ఆయన అన్నారు దోపిడి దారులని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాసన్న అక్కమ్మ వెంకటమ్మ పాపమ్మ బీ లక్ష్మి విజయ్ తిరుపతయ్య భీమమ్మ తో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

## మే 3న ఉచిత సంతాన సాఫల్య శిబిరం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) ఇందిరా ఐ. వి. ఎఫ్. హాస్పిటల్ లిమిటెడ్ హైదరాబాద్, నారాయణపేట గీత మల్టిస్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మే 3వ తేది శనివారం ఉదయం 10గంటలనుండి పిల్లలు లేని దంపతులకొరకు ఉచిత సంతాన సాఫల్య శిభిరం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీతవిశ్వనాధ్ తెలిపారు. తమ హాస్పిటల్ లో ఈశిభిరానికి సంబందించిన కరపత్రం మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఇందిరా ఐ. వి. ఎఫ్ హాస్పిటల్ వైద్యనిపుణులచే సంతానం లేని దంపతులకు సంతానం కొరకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని ఈశిబిరం లో పాల్గొనే దంపతులు ఆధార్ కార్డ్ తమ వెంట తెచ్చుకోవాలని కోరారు. ఈకార్యా క్రమంలో డాక్టర్స్ ఫహినా తబసుమ్, సుశీల, థౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిని నమ్ముకుని జీవించే కొండరెడ్ల సమస్యలను పరిష్కరించాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**





ఏప్రిల్ 29 దమ్మపేట, (ఉదయం ప్రతినిధి): అడవిని నమ్ముకుని జీవించే కొండ రేడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా నెలకు ఒకసారి ఆ గ్రామాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి వారిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి మరియు మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంగళవారం నాడు దమ్మపేట మండలం పూసుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో నాలుగు కోట్ల 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టులను ఆయన ప్రారంభించారు. అనంతరం పూసుకుంట గ్రామములో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరేడ్ల గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యా వైద్యం మరియు మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు పడుతుండేవారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత జనవరి మాసంలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకొని కల్వర్టుల నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, నేడు ఆ కలవర్టులను ప్రారంభించి వర్షాకాలంలో ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసామని, అలాగే బీటీ రోడ్డు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం మరియు రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. అడవిని నమ్ముకొని జీవించే కొండరెడ్ల గిరిజనులు అటవీ ఫలాలు అమ్ముకొని జీవనోపాధి పెంపొందించుకోవడం వారి హక్కు అని వారిని అటవీక శాఖ అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకూడదని అన్నారు. కొండరెడ్ల కుటుంబాల జీవనస్థితిగతులను అధ్యయనం చేసుకొని అధికారులు నిబద్ధతగా పనిచేయాలని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూసి వారు పిల్లాపాపలతో సుఖమైన జీవితం గడపాలని, పిల్లలందరూ విద్యావంతులు అయ్యేలాగా చూడాలని, గిరిజన రైతులకు పామాయిల్ తోటల పెంపకం మరియు హార్టికల్చర్ కు సంబంధించిన సలహాలు సూచనలు, వెదురు సాగు, రైతులు ఆదాయ వనరులు సమకూర్చుకునే సలహాలు ఇచ్చి వారు సంవత్సరానికి రెండు పంటలు పండించుకునేలా చూడాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందడుగులో ఉందని, మన జిల్లాలో కావలసిన వనరులు ఎన్నో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొండ కోనల్లో నివసించే ఆదిమ గిరిజనుల సంక్షేమాన్ని ముఖ్యంగా విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నామని, పేద కుటుంబాలకు సన్న బియ్యం, గిరిజన నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, చిన్నారులకు పౌష్టికారమైన ఆహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇప్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందజేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఈ గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పడినందున ఈ గ్రామంలోని గిరిజనులు అత్యవసర చికిత్సల కోసం ఆసుపత్రికి వెళ్లడానికి రెండు అంబులెన్సును ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

కొండరెడ్ల గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకొని కుటుంబాలను పోషించుకోవడానికి గత సమావేశంలో దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సిస్టం తుమ్మల నారాయణమ్మ, యాట్ల కాంతారెడ్డి కుటుంబాలకు మరియు తేనెను సేకరించి అమ్ముకోవడానికి 45 వేల రూపాయల విలువగల తేనే తయారీ బాక్సులు ఐదుగురికి 9 బాక్సుల చొప్పున అందించి వారికి తేనె సేకరణ గురించి శిక్షణ మరియు బ్యాంబో క్రాఫ్ట్ తయారీ శిక్షణ ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న కొండరెడ్ల యువకులకు సంబంధిత పోలీస్ అధికారులు ఆర్టీవో తో మాట్లాడి వారికి డ్రైవింగ్ లైసెన్సులు అందేలా చూడాలని, భారతదేశంలో ఎక్కడా లభించని ఖనిజాలు కొత్తగూడెం జిల్లాలో దొరుకుతున్నాయని, గిరిజన యువతి యువకులు కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా మంచి ప్రావీణ్యం పొంది భూగర్భ జలాలలో ఉన్న ఖనిజాలను కనుగొనే విధంగా నైపుణ్యాన్ని పెంచుకొని వేరే దేశాలకు మన పేరు వ్యాప్తి చెందేలా చూడాలని అన్నారు. గిరిజన రైతులకు మేలు జరగాలంటే భూగర్భ జలాలు పెంపొందించుకుంటే మన భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే చొరవతో 250 కోట్ల వ్యయంతో మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణానికి సీఎం ఒప్పుకున్నందున 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందని ఆ భూమిని సేకరించి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల శంకుస్థాపన త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పూసుకుంట గ్రామంలోని గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు 12 మంది రైతులకు అందించామని, ఐటీడీఏ ద్వారా కరెంటు మరియు మోటార్లు పదిమందికి అందించి, పంటల రక్షణకు కంచె ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయిల్ ఫామ్ తోటలు పెరగగానే అంతర్ పంటలుగా కూరగాయల మొక్కలు, మునగ చెట్లు వేసుకునేలా సలహాలు సూచనలు అందించడం జరిగిందని, ఈ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, రాజీవ్ యువ వికాస పథకానికి 19 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ దరఖాస్తులు వ్యవసాయానికి సంబంధించి మరియు కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు కొరకు ఉన్నందున వారికి తప్పనిసరిగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాలకు తేనె పెంపకం శిక్షణ, వెదురుతో తయారు చేసే కళాఖండాల శిక్షణ అందిస్తామని, కొండరెడ్ల అభ్యున్నతికి ఐటీడీఏ తరపున సహకారం అందించడానికి సంబంధిత అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారు అన్నారు.

అనంతరం టెంట్ హౌస్, సౌండ్ సిస్టం సామాగ్రి, తేనె సేకరించే బాక్సులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, శిక్షణ కలెక్టర్ శర్మ, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధుసూదన్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ చంద్రమౌళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలరావు, ఎస్సీ ఎన్పీడీసీఎల్ రమేష్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో రామలక్ష్మి, మిషన్ భగీరథ ఈ ఈ నళిని, పి ఆర్ డి ఈ చంద్రమౌళి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి నరేష్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎస్ ఓ ఉదయ భాస్కర్, జేడీఎం హరికృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, ఎప్రిల్29 (ఉదయం ప్రతినిధి) భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను ప్రవేశపెట్టిందని, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలోని నీల్వాయి రైతు వేదిక నందు భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ కుమార్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, తహశిల్దార్ రమేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందుపర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికే "భూ భారతి చట్టం".. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

**గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు పరిష్కారం లేదు.**
**భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది**
**ధరణి వలన రైతులకు అనేక ఇబ్బందులు**





ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూభారతి చట్టం

తుంగతుర్తి/శాలిగౌరారం,ఎప్రిల్29 (ఉదయం ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారానికె " భూభారతి చట్టాన్ని"రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు శాలిగౌరారం తహసిల్దార్ యాదగిరి అధ్యక్షతన నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా,శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎంపి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు "మందుల సామెల్" మాట్లాడుతూ... మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతిని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

శాసనమండలి సభ్యులు "శంకర్ నాయక్" మాట్లాడుతూ... ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80 శాతం భూ సమస్యలు తహసిల్దార్ తో,తక్కినవి ఆర్డీవో ,జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ "ఇలా త్రిపాఠి" మాట్లాడుతూ ... ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు. రికార్డుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు . జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందని చెప్పారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి మోక మీద ఉంటే చాలు అన్నారు .

నల్గొండ ఆర్డీవో "వై అశోక్ రెడ్డి" మాట్లాడుతూ....భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి , వైస్ చైర్మన్ నరిగే నరసింహ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, ఏటీఎం రాములు, ఎంఈఓ సైదులు, గోపీనాథ్, భూపతి అంజయ్య, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చుతున్న కెసిఆర్ ఫౌండేషన్





ఖానాపూర్,ఏప్రిల్ 29(ఉదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, ప్రజా సేవయే లక్ష్యంగా పిసిఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ వ్యవస్థాపక నాయకుడు ముడుగు ప్రవీణ్ అన్నారు. ఇప్పటికే ఆ సంస్థ ఆధ్వర్యంలో 9 వారాలుగా ప్రతి మంగళవారం రోజున మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అలాగే ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం బస్టాండు ప్రాంతంలో గల మెడిప్లస్ ఫార్మసీ ముందర చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవీణ్ మాట్లాడుతు ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మాజీ ఎంపీటీసీ విక్రం, తిరుపతి, సత్యం, ప్రశాంత్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీఖాన్, బీ జే పీ మాజీ మండల అధ్యక్షులు గోలి చ%శీ%దు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, పూసల సంఘ%శీ% జిల్లా నాయకులు ముద్రకొల రవి, మాజీ వార్డు సభ్యుడు బినవేని గంగన్న యాదవ్,బీ జెపి నాయకులు బోడ తిరుపతి, కృష్ణారావు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదే





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 29(ఉదయం ప్రతినిధి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని టిపిసిసి పరిశీలకులు వేణుగౌడ్,సంధ్య రాణిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ద్వారా జిల్లా పరిశీలకులుగా వేణు గౌడ్, సంధ్యారాణి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశీలకు రాలు సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని ప్రజల్లో తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అన్ని మండలాల్లో త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేణు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచన మేరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పూర్తిస్థాయిలో పార్టీని సంస్థగతంగా పటిష్టం చేసేందుకు గాను గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో కొత్త కమిటీలు వేయాలని ఆదేశించారన్నారు. మే 20 తేది వరకు కమిటీలను పూర్తి చేయాలన్నారు. కమిటీల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కులాల వారిగా అందరికీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇదివరకు నామినేటెడ్ పద్ధతిలో పార్టీ అధ్యక్షులను నియామకం జరిగిందని, కానీ ఇప్పుడు పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తూ నేరుగా పదవులకు పోటీ చేసే విధంగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. పార్టీ కోసం పూర్తి సమయం ఇచ్చి, పార్టీని నడిపే సత్తా ఉన్న వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ పదవులు దక్కని వారికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి,కౌన్సిలర్,లుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని కిందిస్థాయి నుండి బలోపేతం చేయడం మంచి పరిణామం అన్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయొద్దని పార్టీ పరిశీలకులకు సూచించారు. గత 10 ఏళ్ల నుండి ప్రస్తుతమున్న మండల, పట్టణ అధ్యక్షులు కష్టపడి పని చేశారని, వారి పోరాటాల ద్వారానే పార్టీ అధికారంలోకి వచ్చిందని అలాంటి వారిని పక్కన పెట్టడం సరైంది కాదన్నారు, కష్టపడ్డ వారికి మళ్లీ అవకాశం ఇచ్చి వారి చేతుల మీదుగానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఎమ్మెల్యేలు అవకాశాలు కల్పించాలని కోరారు. డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రను ప్రతి గ్రామంలో చేపట్టి రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడులను ప్రజల్లో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ మాట్లాడుతూ పార్టీ పదవులు, ప్రజాక్షేత్రంలో పదవులు ఉంటాయని దేనికి సేవ చేస్తారో ఆలోచించి పదవులకు పోటీ చేయాలని కోరారు. పార్టీ కోసం శ్రమించిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి,వివిధ మండలాల బ్లాక్, మరియు మండల అధ్యక్షులు ఎండి సలీం,నరహరి, వీరన్న, సూర్య మోహన్ రెడ్డి,రఘు వర్ధన్ రెడ్డి, నరసింహ, రవికుమార్, విగ్నేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్ గౌడ్, బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజ్, గందె చంద్రకాంత్, జిల్లా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి గౌస్, మహమూద్ ఖురేషి, బోయ. శరణప్ప, రఘుపతి రెడ్డి, చెన్నయ్య సాగర్, ఆనంద్ గౌడ్,గొల్ల కృష్ణయ్య, విద్యాసాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివ కుటుంబానికి ఆర్థిక సాయం



మరికల్ మండల ఏప్రిల్ 29(ఉదయం ప్రతినిధి) కేంద్రంలోని మంగళవారం శివ కుటుంబానికి మెకానిక్ మరియు ఎలక్ట్రిషన్ సంఘం వాళ్ళు గత వారంలో శివ ప్రమాదంలో మరణించడంతో వాళ్ల సంఘం తరపున 30 వేల రూపాయలు ఆర్థిక సాయం శివ చెల్లెలకు అందజేశారు ఈ కార్యక్రమంలో నా అధ్యక్షులు జి రాజేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మేకం శ్రీనివాసులుఉపాధ్యక్షులు రవి గౌడ్ గౌనిచంద్రారెడ్డి ట%శీ%కర శ్రీనివాసులు మల్లేష్ కేశవులు లక్ష్మారెడ్డి నవీన్ వెంకటేష్ తో పాటు అధిక పాల్గొన్నారు

# కాపు సంఘం అధ్యక్షుడిగా బ్రహ్మాజీరావు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) బోడపాటి వరప్రసాద్ రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షుడిగా తో గరు బ్రహ్మాజీరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గౌరవ అధ్యక్షులుగా కాపు కళ్యాణ మండపం స్థల దాత అరిగెల నాగేశ్వరరావు పెమ్మన బోయిన సత్యనారాయణలు మంగళవారం రామచంద్రపురం పట్టణంలోని ఆరిగేల వీర రాఘవలు కృష్ణవేణి కాపు కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో తో లుత కాపు సంఘం చేపట్టవలసిన విధివిధానాలపై రామచంద్రపురం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కాపు సంఘం అభివృద్ధి కొరకు పలు సూచనలు చేశారు తదుపరి ఉపాధ్యక్షులు గా మట్ట దుర్గారావు అక్కిరెడ్డి శ్రీను ఆకుల పెద్ద సెక్రటరీగా పి ట్టా నాని ట్రెజరర్ అంకం శ్రీనివాస్ సలహాదారులుగా పోలిశెట్టి శ్రీనివాస్ నారపరెడ్డి బలరాం పెంటపాటి శ్రీను పసుపులేటి సత్తిబాబు వడ్డీ ఉదయభాను పోతంశెట్టి కృష్ణ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం కాపు సంఘానికి కులానికి మంచి పేరు తీసుకురావాలని సమాజంలో ఇతర కులాల నుండి గుర్తింపు తీసుకువచ్చి మంచి కులంగా పేరు తెచ్చుకోవాలని సూచించారు తాను మండపేటలో పోటీ చేసినప్పటికీ రామచంద్రపురం నియోజవర్గం తనకు రాజకీయ అని ఇది నేను ఎక్కడికి వెళ్ళినా గుర్తుంచుకుంటానని అన్నారు కాపు సంఘ అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు

# పదోన్నతి దురాశతో నిరాధార ఆరోపణలు

**– అర్చీస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ జరీనా పర్వీన్**

హైదరాబాద్, ఏప్రిల్ 29, 2025: పదోన్నతి దురాశతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అర్చీస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ జరీనా పర్వీన్ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు ఒక ప్రకటన విడుదల చేశారు. డిప్యూటీ డైరెక్టర్ మహేష్ రెడ్డి కేవలం పదోన్నతి కోసం తప్పుడు సమాచారం మీడియాకు ఇవ్వడం ద్వారా ఈ శాఖ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ రికార్డులను వక్ఫ్ బోర్డుకు అందజేసినట్లు ఆయన పుకార్లు సృష్టించారన్నారు. వాస్తవానికి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ కార్యదర్శి సూచనల ప్రకారం.. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు టైటిల్ డాక్యుమెంట్లను సెంట్రల్ వక్ఫ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వక్ఫ్ బోర్డు రికార్డుల కోసం అన్ని ముంతఖాబ్‌లు, గెజిట్‌ల ధృవీకరించబడిన కాపీలను జారీ చేయమని ఆర్కైవ్స్ లేఖ నెంబర్ %ఖీ.చీశీ ూ-34/ఖూూఖీ/2024 ఙ 05-10-2024, ఖీ.చీశీ ూ-34/ఖూూఖీ/2024 ఙ% 02-11-2024 ద్వారా అభ్యర్థించిందని పేర్కొన్నారు. ఈ డాక్యుమెంట్లన్నీ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లోని సెక్షన్ 76, 77 ప్రకారం పబ్లిక్ డాక్యుమెంట్లు, జారీ చేయడానికి బాధ్యత వహిస్తాయన్నారు. న్యూఢిల్లీలోని నూర్ మైక్రోఫిల్మ్ ఇంటర్నేషనల్ సెంటర్ (ఎన్ఎంఐసీ) గురించి రాష్ట్ర ఆర్కైవ్స్ పాత పర్షియన్ రికార్డులను కాపాడటానికి, విదేశాంగ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన తర్వాత సంతకం చేసిన ఒక అవగాహన ఒప్పందం కింద ఇది పని చేస్తుందన్నారు. అరుదైన మాన్యుస్క్రిప్టులు, పుస్తకాలను సంరక్షించడానికి ఎన్ఎంఐసీ ప్రస్తుతం తెలంగాణ హెరిటేజ్ డిపార్ట్‌మెంట్‌తో ఒక అవగాహన ఒప్పందం కింద పని చేస్తుందన్నారు. వారు ఇప్పటికే నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాతో సహా భారతదేశంలోని 48 సంస్థలలో తమ సేవలు అందించారని తెలిపారు. తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ భారతదేశంలోని ప్రముఖ ఆర్కైవ్స్ సంస్థలలో ఒకటన్నారు. దీని కింద 43 మిలియన్ల పత్రాలు, 80 శాతం రికార్డులు పర్షియన్, ఉర్దూ భాషలలో ఉన్నాయన్నారు. 2014లో తెలంగాణ విభజన తర్వాత ఈ శాఖకు గత పదేళ్లుగా డైరెక్టర్ పదవికి అర్హత కలిగిన అభ్యర్థి లేరన్నారు. దీంతో ఈ పదవిలో కొనసాగించిందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ పదవి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిందన్నారు. తెలంగాణ ఆర్కైవ్స్‌కు 2021 వరకు డిప్యూటీ డైరెక్టర్ పదవి లేదన్నారు. డైరెక్టర్ ఆర్కైవ్స్ ఒప్పించడంతో 2021లో డిప్యూటీ డైరెక్టర్ పదవిని సృష్టించారన్నారు. మహేష్ రెడ్డి ఈ పదవికి పదోన్నతి పొందారన్నారు. గత సంవత్సరం 2024లో ఆయన మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేశారన్నారు. గతంలో సీనియర్ ఐఏఎస్ అధికారులను మాత్రమే ఆర్కైవ్స్ కమిషనర్‌గా నియమించేవారన్నారు. గతంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను డైరెక్టర్‌గా నియమించలేదని తెలిపారు. కొంతమంది డిపార్ట్మెంట్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వాపోయారు. డిపార్ట్‌మెంట్ లో ఉన్న అధికారులు ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారన్నారు. భారత ప్రభుత్వ వక్ఫ్ పనిలో అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. సిబ్బందిని వేధిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్, ఈ విభాగంలో ఇతర పథకాలపై హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు తప్పుడు సమాచారం అందిస్తున్నారని తెలిపారు. హోం మంత్రి అమిత్ షాను కూడా సంప్రదించినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై దర్యాప్తు చేసి, ప్రభుత్వ, విభాగ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ పర్వీన్ పదోన్నతి చరిత్ర, పర్షియన్ భాషలో ఆమె పీహెచ్‌డీ, ఆమె విస్తృతమైన ప్రచురణల ఆధారంగా జరిగింది. పరిశోధనా సంస్థగా స్టేట్ ఆర్కైవ్స్‌కు విద్యా నైపుణ్యం కలిగిన డైరెక్టర్ అవసరం. స్టేట్ ఆర్కైవ్స్ ఏ ఇతర ప్రభుత్వ శాఖ లాంటిది కాదు. ఇది పరిశోధనా సంస్థ కాబట్టి ఐఏఎస్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన అధికారిని డైరెక్టర్‌గా పదోన్నతి పొందవచ్చు, నియమించవచ్చు. ఆమె గత పదేళ్లుగా ఈ విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించింది, ఎవరూ ఈ పదవికి అర్హులు కారు, ఆమె అంకితభావం, కృషికి ప్రభుత్వ విభాగాల నుంచి గుర్తింపు పొందారు. ఆమె నాయకత్వంలో, ఈ విభాగం వివిధ ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందింది. అభివృద్ధికి దోహదపడింది. విభజన తర్వాత ది తెలుగు రికార్డ్స్ ఆఫ్ ఆంధ్రా, మద్రాస్ ప్రెసిడెన్సీని ఆంధ్రప్రదేశ్‌కు మార్చారు. తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పర్షియన్, ఉర్దూ భాషా రికార్డులకు కేంద్రంగా మారింది. పరిశోధనా సంస్థగా, పండితులకు మార్గనిర్దేశం చేయడానికి ఈ భాషలలో పీహెచ్‌డీ, నైపుణ్యం కలిగిన హెడ్ అవసరం. డాక్టర్ జరీనా పర్వీన్ అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన పండితురాలు, ఓల్డ్ పర్షియన్ రికార్డ్స్‌లో నిపుణురాలు. ఇది ఆర్కైవ్స్ 43 మిలియన్ల పత్రాలలో 80 శాతం కలిగి ఉంది. ఆమె అనేక మంది పీహెచ్‌డీ చేసిన వారికి మార్గనిర్దేశం చేశారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం...

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు...**
**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూ దార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక...**
**-రాయికల్ మండలంలోని పద్మశాలి కళ్యాణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు రాయికల్ మండలంలోని పద్మశాలి కళ్యాణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందన్నారు చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందన్నారు గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని రైతులకు భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందన్నారు భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందన్నారు వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందన్నారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరన్నారు 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారన్నారు భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన సన్న ధాన్యంకు నేడు యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్ రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం ఎంపీడీవో చిరంజీవి మున్సిపల్ కమిషనర్ మనోహర్ మార్కెట్ కమిటీ మార్కెట్ చైర్మన్ రైతులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం వల్ల అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా పోతున్నాయని ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు కావాలి అంటే తొమ్మిది రకాల నిబంధనలు పెట్టిందని అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డు ఉన్న 66 గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు కట్టిన రెండు ఎకరాల కంటే ఎక్కువగా మాగాన్ని పొలం ఉన్న గతంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వమని చెప్పడం దుర్మార్గమని అన్నారు గతంలో ఇందిరమ్మ ఇంటి బిల్లులను కాంగ్రెస్ వాళ్లే ఎక్కువ వరకు ప్రజలను మోసం చేసి తీసుకున్నారని అన్నారు గతంలో ముఖ్యమంత్రి మేము 5 లక్షల రూపాయలు ఇస్తాం ఏ లబ్ధిదారుడైన ఎలా అయినా కట్టుకోవచ్చు అని చెప్పి ఇప్పుడు అనేక ఆంక్షలు పెట్టడం సూచనీయమని అన్నారు ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్ర నవీన్ కృష్ణయ్య శంకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల అంజయ్య**



వెల్దండ ఏప్రిల్ 29 (వు దయం ప్రతినిధి) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల అంజయ్య అధిష్టాన వర్గాన్ని కోరారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా, పనిచేసి పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ వీడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసి చెదురుపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీలో ఉన్నానని గత సంవత్సరంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశామని అన్నారు రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు మే నెలలో మండల జిల్లా నూతన కార్యవర్గాలను ఎన్నుకోవాలని ఆదేశించడంతో ఈసారి దళిత వర్గానికి చెందిన తనకు మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలను స్థాయిలో ప్రజలకు తెలియపరిచేందుకు కార్యకర్తలతో మమేకమై పని చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మీసాల అంజయ్య పార్టీ అధిష్టానాన్ని కోరారు

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**బిఆర్ఎస్ యువ నాయకులు**
**ఈదుల పల్లి శ్రీనివాస్**



వెల్దండ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ మండల యువ నాయకులు ఈదులపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని మంగలవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డారు..గ్రామాలలో అనర్హులను ఎంపిక చేయకూ డదని అన్నారు. కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తు న్నారని విమర్శించారు. అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే అర్హులను ఎంపిక చేయాలని కోరారు.

## అఖిల భారత ఆదివాసి వికాస్ పరిషత్(ఎబిఎవిపి)జిల్లా అధ్యక్షులుగా వెంక గారి భూమయ్య



29 ఏప్రిల్ 2025 నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) అఖిలభారత ఆదివాసి వికాస్ పరిషత్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంక గారి భూమయ్య ను నియమించినట్లు అఖిలభారత ఆదివాసి హక్కుల పరిషత్ జాతీయ అధ్యక్షులు చెందాల లింగయ్య ప్రకటన విడుదల చేశారని జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల తనపై ఎంతో బాధ్యత పెట్టారని తాను చేసిన పోరాటాలకు గుర్తుగా అఖిలభారత ఆదివాసి వికాస్ నన్ను గుర్తించిందన్నారు. ఇకముందు ఆదివాసి సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామని, జాతీయ స్థాయిలో కూడా జిల్లా సమస్యలపై చర్చకు తీసుకొస్తామని వెంకగారి భూమయ్య అన్నారు.

# అన్ని క్రీడా సంఘాల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మినీ స్టేడియంలో అన్ని క్రీడా సంఘాల ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు వాలీబాల్ ఖో ఖో హ్యాండ్ బాల్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇట్టి సమ్మర్ క్యాంపు మండలంలోని అన్ని క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు కావున ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**బిజెపి డిమాండ్**



బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులకు మాత్రమే మంజూరు చేయాలని ఆర్డిఓ ,మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం అందజేశారు. పట్టణంలో 34 వార్డులలో అర్హులైన నిరుపేద కుటుంబాలు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మాజీ కౌన్సిలర్ల పేర్లు, కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ప్రజల పక్షాన ఉండి అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇప్పించాల్సింది పోయి వారే నిరుపేదలుగా మారి మొదటి వరుసలో ఉంటున్నారని విమర్శించారు. అనర్హులు ఎవరు ఉన్న వెంటనే వాళ్ల పేర్లు తొలగించి వార్డుల వారీగా పార్టీలకు సంబంధం లేకుండా సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ సీనియర్ నాయకులు జీదుల రాములు ఏల్పుల రాజయ్య ఎస్సీ మోర్చా కార్యదర్శిలు కోడి సురేష్ కల్లెపల్లి నవీన్ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి పట్టణ కార్యదర్శి సల్లం సుమలత కుని రాజుల అరవింద్ బూత్ స్థాయి నాయకులు ఎర్రోజు శ్రీనివాస్ చింతకింది లావణ్య షేక్ గౌస్ బాబా పాల్గొన్నారు.


# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను, ఓపీఎంఎస్ యాప్ లో ఆన్లైన్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలతొ పాటు 500 రూపాయలు బోనస్ మొత్తం కలిపి 2,820 రూపాయలు ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్‌ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మండల వ్యవసాయాధికారి రాజ్ శేఖర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కిరణ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భాగవత సారం భక్తిని పెంపొందిస్తుంది



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) భాగవత సారం భక్తిని పెంపొందిస్తుందని విద్వాన్ నెక్కిరి ప్రహ్లాద ఆచార్యులు పేర్కొన్నారు. నారాయణపేట మండలంలోని నరసాన్ పల్లి శ్రీ భూ వెంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవ వేడుకల్లో రెండవ రోజు మంగళవారం భాగవత సప్త ప్రవచనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భాగవత నామస్మరణతో ప్రతి ఒక్కరి కష్టాలు దూరం అవుతాయని అన్నారు. భక్తులు సన్మానంలో నడవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవచింతన పెరగాలన్నారు. తీర్థ మఠాధితులు రఘు ప్రేమ తీర్థులు శిష్యులైన ఈడిగి అనంత చార్యులు ఈ ప్రాంత భక్తుల కోసం 50 ఏళ్ల క్రితం మాజీ సర్పంచ్ రావు నేతృత్వంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దారన్నారు. జయతీర్థ చారి అనిల్ దేశాయి వాయు స్తుతి పునఃచరణ హోమానుశాస్త్రబద్ధంగా నిర్వహించారు. రాయచూర్ కి చెందిన రవి ప్రముఖులు సంగీత విభావులు ఉడిపి చెందిన విద్వాన్ వంశీకృష్ణ చారి లక్ష్మి శోభ శోభన ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో గోవింద తీర్థ స్వాములు, నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకుడు శాంతనంద పురోహి ,శ్రీ భూ శ్రీనివాస సేవా సమితి సభ్యులు సీతారామారావు ,జనార్ధన్ రావు, జై తీర్థ చారి ,శ్రీపాద, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతినెల రెండవ తారీఖునే జీతాలు ఇవ్వాలి...

**కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన లేబర్ యూనియన్ నేతలు...**



మేట్ పల్లి ఏప్రిల్ 29 (వుదయం విలేఖరి) ప్రతినెలా రెండవ తారీఖునే జీతాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కు లేబర్ యూనియన్ నేతలు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతినెలా రెండవ తారీఖున కార్మికుల జీతాలు చెల్లించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు ఏఐటియుసి యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల రెండో తారీఖున జీతాలు ఇవ్వాలని సిడిఎంఓ కి ఇవ్వడం జరిగిందని లేనియెడల మూడో తారీకు నుండి సమ్మె చేయడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు

# కబేళా మా కులవృత్తి మా జీవనాధారం

**మీట్ ప్రోసెసింగ్ సొసైటీ**
**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



వు దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ ) కబేళాను కూల్చివేసి తమ జీవనోపాధి ని కొట్టవద్దు అంటూ భారతి మీట్ ప్రాసెస్ యూనిట్ (కబేళా) నిర్వాహకుడు చుట్టుగుళ్ల యెషయా అధికారులకు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశం లో ఇందుకు సంబందించిన విషయాలపై యెషయా మాట్లాడారు.

చాలా ఏళ్ల క్రితం 500 మంది సభ్యులతో ఒక సొసైటీ ఏర్పాటు చేసుకుని భారతి మీట్ యూనిట్ (కబేళా)ద్వారా జీవనోపాధి పొందుతున్నాం అన్నారు. అయితే అధికారులు మారుతున్నప్పుడల్లా కబేళా నిర్వహణ ను అడ్డుకుంటూ తమపై అనేక కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారు... ఇందులో భాగంగా ఆదివారం సుమారు వందమంది పోలీసులు ఇతర అధికారులు కబేళా ను కూల్చి వేయాలానే ఆలోచన తో ఇక్కడకు వచ్చి భయాందోళనకు గురి చేశారన్నారు. ఈ సమయంలో కబేళా నిర్వహణకు కోర్టులు తమకు అనుకూలంగా తీర్పు కాఫీలను కబేళా గేటు ముందు అతికించడం తో వాటిని చూసి అధికారులు వెనుదిరిగి నట్లు తెలిపారు. తమ సొంత స్థలం లో పరిశుభ్రమైన వాతావరణం లో కబేళా నిర్వహిస్తున్నప్పటికి తమ ప్రక్కనే ఉన్న మరో కబేళా నిర్వాహకుడు శుభ్రం లేకుండా చేయడం వల్ల ఆ ప్రభావం తమపై పడుతుందన్నారు. తమ కబేళా నిర్వహణ పై ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు పూర్తిగా పరిశీలన చేసి వ్యతిరేకం గా ఉన్నది లేనిదీ గుర్తించాలని కోరారు. కబేళా ను కూల్చివేస్తే అనాదిగా దీనిపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో మాదిగ కుటుంబాలు నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వేరే ప్రాతం లో కబేళా నిర్వహించుకునేందుకు ప్రత్యామ్నాయం చూపిస్తే అక్కడికి వెళ్లి పోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కబేళా పై ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు పూర్తిగా పరిశీలించి న్యాయం చేయాలని చుట్టుగుళ్ల యెషయా కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(ఉదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని నైన్ పాక, జడల్ పేట, ఒడితల, ధూత్పల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసియంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# సన్న బియ్యం అమ్మిన వారి కార్డులు రద్దు



బెల్లంపల్లి, ఏప్రిల్29 (ఉదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ సన్నబియ్యాన్ని అచలాపూర్ గ్రామంలోని 11 మంది తెల్ల రేషన్ కార్డు దారులు బియ్యాన్ని వినియోగించకుండా అదే గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు ప్రభుత్వ సన్న బియ్యంను రూ 16 రూపాయలకు కిలో చొప్పున (1.91) కిలోలు విక్రయించగా జిల్లా కలెక్టర్ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు మహేష్ నివాసానికి వెళ్లి తనిఖీచేయగా సన్నబియ్యం నిల్వ ఉ ఒడడంతో విచారణ జరిపి జిల్లా అధికారులకు పూర్తి నివేదిక పంపడం జరిగిందని తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. సన్న బియ్యం విక్రయించిన లబ్ధిదారుల కార్డులను రద్దు చేసి అలాగే అక్రమంగా కొనుగోలు చేసిన మహేష్ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ తాండూర్ లేఖ పంపడం జరిగిందని తహశీల్దార్ పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, ఆర్ ఎజాజోద్దీన్ ఉన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమే



జన్నారం, ఏప్రిల్ 29(ఉదయం విలేకరి) ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని ఇందనపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ అన్నారు. ఇంధనపల్లి రేంజ్ కార్యాలయంలో పనిచేస్తున్న సంజీవరావు ఈ నెలతో పదవి విరమణ చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఇంధనపల్లి రేంజ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంజీవరావు గత 41 సంవత్సరాలుగా అటవీ శాఖలో పని చేస్తూ అందరి మన్నలను పొందారని అన్నారు. సంజీవరావు తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎఫ్ఆర్ఓ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం, ప్రశాంతంగా గడపాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్29(ఉదయం ప్రతినిధి) పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టేకుమట్ల పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ, మంగళవారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగళి అమరేందర్ రెడ్డి నీ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలవేసి శాలువాతో సత్కరించి గృహపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పెద్ద వంగర, ఏప్రిల్ 29 (ఉదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఎస్బిఐ పిఎంజెజెబివై, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ తోట ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన శ్రీ రామ్ సోమన్న (24 ) ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు. మృతి చెందిన సోమన్న ఎస్బిఐ మినీ బ్యాంకులో పీఎం ఎస్బిఐలో రూ. 20 ప్రమాద బీమా చేశారు. బ్యాంకు నుంచి మంజూరైన ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ తోట ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంకు ప్రతి ఖాతాదారుడు భీమా చేయించుకోవాలన్నారు. ఎస్బిఐ బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది యుగేందర్ వీరన్న గోపి మహేందర్ వెంకటేష్ సతీష్ మినీ బ్యాంక్ ఆపరేటర్ అనుమాండ్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి దాతల సహకారంతో చేయూత

**-57 వేల రూ బాండ్ శ్రీనివాస్ తల్లికి అందజేత**



ధర్మపురి ఏప్రిల్ 29(ఉదయం విలేకరి):ఇటీవలే దుబాయిలో హత్య కు గురైన ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామస్తుడు సర్గం శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగాలేనందున హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీనివాస్ తల్లి పేరుమీద 57వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశారు. ఈ ఆర్థిక సాయంకి సాహస సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముమ్మం దు ఇలాంటి సంఘటనలు ఏర్పడినప్పుడు మన హిందూ బంధువులు అందరం ఏకమై, ఐక్యంగా పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట హిందూ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# నర్స్ అవుద్దామని కలగన్నారు.. ఘోర ప్రమాదంలో మృత్యువాత పడ్డారు



(గద్వాల ఏప్రిల్ 29 ఉదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు దుర్మరణం చెందగా మరో ఐదుగురికి గాయాలు అయ్యాయి. పూర్తి వివరాల్లోకెళితే నర్సింగ్ కళాశాల వదిలిన తర్వాత విద్యార్థులు వారి వారి గమ్య స్థానాలకు చేరుకోవడానికి కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో ఉన్న మలుపు వద్ద బస్సుల కోసం వేచి ఉన్నారు. ఈ క్రమంలో వేగంగా దూసుకు వచ్చిన బొలెరో వాహనం నిలుచున్న విద్యార్థినులను ఢీ కొట్టింది. అదే వేగంతో ఇద్దరు విద్యార్థినులను ముందుకు తీసుకెళ్లి అక్కడే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. దీంతో విద్యుత్ వైర్లు తెగి విద్యార్థినుల పై పడ్డాయి. దీంతో నర్సింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న మక్తల్ కు చెందిన మహేశ్వరీ(20), వనపర్తికి చెందిన మనీషాశ్రీ (21) మృతి చెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.

అనూహ్యంగా జరిగిన ఈ సంఘటనతో ఆ పరిసర ప్రాంతమంతా రోదనలతో మిన్నంటింది. గాయపడ్డ వారిని హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు.

జిల్లా ఆస్పత్రికి కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగులయ్య చేరుకొని గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవల కోసం సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థినులు అందరూ ఆసుపత్రికి చేరుకొని అప్పటిదాకా తమతో కలిసిమెలిసి ఉండి చదువుకొని.. ఇంతలోనే తమను వీడి వెళ్లడంతో కన్నీటి పర్యంతమయ్యారు.

వారిని ఎమ్మెల్యే, ఎస్పీ, డీఎస్పీ ఓదార్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

# మండల అధ్యక్షుడుపై సొంత పార్టీ నాయకుల దాడి..

**కాంగ్రెస్ నాయకులతో నా భర్తకు ప్రాణహాని ఎమ్మెల్యే మమ్మల్ని కాపాడండి మహాప్రభువు పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని భార్య.**



పరకాల ఏప్రిల్ 29 (ఉదయం ప్రతినిధి): సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ సమావేశానికి హాజరై తన నివాసానికి తిరిగి వస్తుండగా నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో ఉన్న రైస్ మిల్ వద్ద ఒక ఆల్టో కారు, పల్సర్ బైక్ పై నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోనే వెంకటేష్ లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ను అటకాయించి అతనిపై బండలు వేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని, తన భర్తకు వారితో ప్రాణహాని ఉందని, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ భార్య నర్సక్క పల్లి ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుంటాడని ఆయన పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని అలాంటి వ్యక్తిపై తన పార్టీలోని వ్యక్తుల దాడి చేయడం తీవ్ర విషాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో తన భర్తకు ప్రాణహాన్ని ఉందని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని. నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

# జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్,ఏప్రిల్29(ఉదయం పతినిధి): జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ మంగళవారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా నియమితులయ్యారు. బదిలీ పై వెళుతున్న కమిషనర్ కె. ఇలంబర్తి నుండి ఆర్ వి కర్ణన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలందించిన ఆర్.వి. కర్ణన్, హైజీన్ ప్రమాణాలను ఉల్లంఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్‌క్రీమ్ పార్లర్లు వంటి ఆహార సంస్థలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి, ప్రజలలో ఆహార భద్రతపై అవగాహన పెంచారు. జిహెచ్ఎంసి కమిషనర్ గా కొనసాగిన కె. ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగుదల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఏం ఏ యు డి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా, నూతన కమిషనర్ కు అదే విధంగా బదిలీ పై వెళుతున్న ఇలాంబర్ధి కి జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సంస్థ అభివృద్ధే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలి..

**చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే. కవిత పిలుపు**

**డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాల ప్రదానం**

**అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన**



హైదరాబాద్ (చెంగిచెర్ల) ఏప్రిల్ 29 : ఆర్టీసీ సంస్థ అభివృద్ధే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత పిలుపునిచ్చారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు,

ఇందనం ఆదాచేసిన డ్రైవర్లు, బస్సులను సక్రమంగా మెయింటెనెన్స్ చేసిన మెకానిక్ లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసినప్పుడే ఆదాయం పెంచుకోగలుగుతామన్నారు. డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలను నివారించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రయాణికులను ఆదరించి వారి మన్నలను పొందడం ద్వారా ఆదాయాన్ని మరింత పెంచుకోవచ్చని సూచించారు. సమయపాలనకు పాటించి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) శేషి రెడ్డి, ఈడబ్ల్యూబి సభ్యులు పద్మావతి, వెంకటేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

**జిల్లాలో బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు.**

**తేదీ 30.04.2025 ఉదయం 9:00 గంటలకు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, పాత్రికేయ మిత్రులు సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.**

# రిటైర్డు ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

**టాప్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్ల రాష్ట్ర స్థాయి మహా ధర్నా**







హైదరాబాద్,ఏప్రిల్29(ఉదయం పతినిధి): తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహా ధర్నా రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి సంధానకర్తగా వ్యవహరించారు. ధర్నా శిబిరాన్ని టిజిఇజేయేసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు ప్రారంభిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల, టీచర్ల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 27 డిపార్ట్‌మెంట్ల సమస్యల పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిగా డిమాండ్లకు సమాధానం ఇవ్వమంటే ఇప్పటికి 9 డిపార్ట్మెంట్స్ నోటు పంపించాయన్నారు. పూర్వ ఎంఎల్సీ ఎ. నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేని విధంగా కేంద్రం ఆదేశాలిస్తోందనీ, సిపియస్ ని రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు అనకుండా చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులు మానుకోవాలన్నారు. సిఐటియు నాయకులు వివిఎస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమం కోసం పని చేయడం లేదని, కేవలం కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తుందని ఈ విధానం మార్చుకోకపోతే గత ప్రభుత్వాన్ని దించేసినట్లే ఈ ప్రభుత్వాన్ని దించేసే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరారు. టాప్రా సీనియర్ నాయకులు ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన బెనిఫిట్లు చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. పూర్వ ఎన్జిఓ నాయకులు యు. అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను చీల్చి నాయకులను తమ ఆధీనంలో పెట్టుకుని ఉద్యమాలు రాకుండా లోపాయకారి విధానాలు అవలంబించడం సరికాదని, సంఘాలన్నీ కలిసి ఉద్యమించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ మార్చి 2024 తదుపరి రిటైరైన వారికి సంవత్సర కాలం గడుస్తున్నా పెన్షనర్ బెనిఫిట్లు చెల్లించలేదన్నారు. చెల్లించాల్సిన బకాయిలే కాకుండా ప్రభుత్వం దగ్గర ఉద్యోగులు తమ సర్వీసు కాలమంతా పొదుపు చేసి దాచుకున్న పిఎఫ్, ఎల్ఐ డబ్బులు కూడా చెల్లించకపోవడంతో పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. వెంటనే వారికి చెల్లించాల్సిన బెనిఫిట్లన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. టాప్రా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన 5డిఆర్లు మంజూరు చేయాలనీ, వేతన సవరణ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని అమలు చేసే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. టాప్రా ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ తెలంగాణ మొదటి వేతన సవరణ కమీషన్ సూచనలు మేరకు 20 సంవత్సరాల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించే ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలనీ, రూ 398 ల వేతనం పై పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీసుకు ఆం. ప్ర. ప్రభుత్వం మాదిరిగా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనిఫిట్స్ కు అనుమతించాలని కోరారు. టాప్రా ఉపాధ్యక్షురాలు డా ఎల్ అరుణ మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆరోగ్య సమస్య అంటూ ప్రభుత్వ హెల్త్ స్కీంకు సంబంధించిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పని చేయడం లేదని ఈహెచ్ఎస్ స్కీంను అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చుల రేట్లు ప్రస్తుత రేట్లకు అనుగుణంగా సవరించాలన్నారు. సీనియర్ నాయకురాలు కమల కుమారి మాట్లాడుతూ మెడికల్ రీఎంబర్స్ మెంట్ ప్రతిపాదనలు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లింపులు జరగడం లేదని మూడు నెలల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

ధర్నాలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ నాయర్, ఎం నరహరి, కె నాగేశ్వర్ రావు, స్వరాజ్ కుమార్, బ్రహ్మయ్య, లక్ష్మి నారాయణ, జనార్ధన్, నర్సింగరావు, రామారావు, రమేశ్, రాధాకృష్ణ, వి. కృష్ణ మోహన్, రామదాస్, జగదీశ్వర్, బాలరాజు, శ్యాంసుందర్, జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## పారిశ్రామికోత్పత్తి పడక



- నాలుగేళ్ల కనిష్టానికి పతనం
- 2024-25లో 4 శాతానికి పరిమితం
- తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల వెలవెల
- మార్చిలోనూ 3 శాతమే

న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందన్న కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రగల్భాలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామిక రంగం ఉత్పత్తిలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా కొనుగోళ్లు తగ్గి పారిశ్రామిక ఉత్పత్తి పడకేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) పెరుగుదల 4 శాతానికి పరిమితమయ్యింది. ఇది గడిచిన నాలుగేళ్లలో అత్యల్పం కావడం గమనార్హం. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఒ) సోమవారం ఐఐపి గణాంకాలను విడుదల చేసింది.ఇందులో ప్రధాన రంగాలన్నీ ఉత్పత్తిలో వెనుకబడిపోయాయి. కోవిడ్ తర్వాత ఇదే తక్కువ వృద్ధి కావడం గమనార్హం. ఇంతక్రితం 2023-24లో ఐఐపి 5.9 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2022-23లో 5.1 శాతం, 2021-22లో 11.4 శాతం వృద్ధి చోటు చేసుకున్నాయి కరోనా సమయం 2020-21లో మైనస్ 8.4 శాతం ప్రతికూల వృద్ధిని చవిచూసింది. ఆ తర్వాత గతేడాది అత్యల్పంగా పడిపోయింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా తయారీ రంగం అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చగా.. మైనింగ్, విద్యుత్ రంగాల ఉత్పత్తి పడకేసింది.

**ప్రధాన రంగాల క్షీణత..**

2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నెలలోనూ పారిశ్రామికోత్పత్తిలో పెద్ద పురోగతి కానరాలేదు. ఎన్ఎస్ఒ గణంకాల ప్రకారం.. మార్చి నెలలో ఐఐపి 3 శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. 2024 మార్చిలోని 5.5 శాతంతో పోల్చితే దాదాపు సగానికి పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోని 2.7 శాతంతో పోల్చితే స్వల్పంగా పెరిగినప్పటికీ.. ఇది భారత దేశ ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సరిపోదు. ఇదే సమయంలో గనుల రంగం 1.3 శాతం వృద్ధిని నమో దు చేయగా.. గడిచిన నెలలో ఏకంగా 0.4 శాతానికి పడకేసింది. విద్యుత్ రంగం గడిచిన మార్చిలో 6.3 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం గతేడాది ఇదే నెలలో ఏకంగా 8.6 శాతం వృద్ధిని సాధించింది.

కొనలేకపోతున్నారు..

గడిచిన నెలలో వాహనాలు, గృహోపకరణాల లాంటి వినియమ వస్తువుల ఉత్పత్తి 6.6 శాతానికి మందగించింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 9.5 శాతం వృద్ధిని సాధించింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి 2.4 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఏడాది ఈ విభాగం ఉత్పత్తి 7 శాతం పెరిగింది. ఈ ఏడాది మార్చిలో కాస్మోటిక్స్, ఆహారం, పానీయాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 4.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 5.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.8 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 7.4 శాతంగా నమోదయ్యింది. కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి 2.3 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 6.1 శాతం పెరుగుదలను సాధించింది.

## ఉద్రిక్త వేళలోనూ కొనుగోళ్లు

### సెన్సెక్స్ 1000 పాయింట్ల ర్యాలీ




ముంబయి : భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు.

ముఖ్యంగా రిలయన్స్ ఇండిస్టీస్, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1006 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 289 పాయింట్లు లేదా 1.40 శాతం లాభపడి 24,328 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30 సూచీల్లో 23 లాభాలను నమోదు చేశాయి. రిలయన్స్ ఇండిస్టీస్ సూచీ అత్యధికంగా 5.27 శాతం పెరిగింది. గత కొన్ని రోజులుగా విదేశీ సంస్థాగత మదుపర్లు భారత ఈక్విటీల్లో కొనుగోళ్లు చేపడుతున్నారు. ఇది మార్కెట్లో విశ్వాసాన్ని బలోపేతం చేసింది. టారిఫ్‌ల విషయంలో అమెరికా-చైనాల మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న సంకేతాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లతో పాటు భారత మార్కెట్లు రాణించడానికి కారణమని నిపుణులు భావిస్తున్నారు.

సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్ షేర్లు అధిక నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 66 డాలర్లుగా నమోదయ్యింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకింగ్ రంగ షేర్లు రాణించిన వాటిలో ఉన్నాయి.

మార్కెట్లు రాణిస్తున్నప్పటికీ.. భౌగోళిక ఉద్రిక్తతలను కొనసాగుతున్న వేళ రిటైల్ మదుపర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎపి, టిజిల్లో జియో ఎయిర్ ఫైబర్‌కు అత్యధిక వాటా

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జియో ఎయిర్ ఫైబర్ సేవల ద్వారా 5జి ఫిక్స్ డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యుఎ) విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బల పరుచుకున్నట్లు రిలయన్స్ జియో తెలిపింది. ట్రాయి ఫిబ్రవరి 2025కి విడుదల చేసిన గణంకాల ప్రకారం.. తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో 5జి ఎఫ్‌డబ్ల్యుఎలో 84 శాతం వాటాను పొందినట్లు పేర్కొంది. ఇక్కడ తమకు 4,27,439 యాక్టివ్ చందాదారులున్నారని తెలిపింది.




## స్ట్రింగ్ మేటావర్స్ రైట్ ఇష్యూకు విశేష స్పందన

ముంబయి : టెక్ కంపెనీ స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ రైట్ ఇష్యూకు విశేష స్పందన లభించింది. విజయవంతంగా తమ రైట్ ఇష్యూను ముగించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ ఇష్యూలో పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి రూ.49.25 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపింది.

దీంతో 94,71,445 షేర్లను జారీ చేయడం ద్వారా తమ సంస్థలో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 19 శాతానికి పెరిగిందని పేర్కొంది. తమ రైట్ ఇష్యూకు రూ.100 కోట్ల ఒవర్‌సబ్‌స్రైబ్ లభించిందని తెలిపింది.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు రూ.304 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ 58 శాతం తగ్గుదలతో రూ.304 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.724 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.9,861 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ4లో రూ.11,308 కోట్లకు పెరిగింది.

బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.88 శాతం నుంచి 1.87 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.60 శాతం నుంచి 0.53 శాతానికి తగ్గాయి.

## ఐపిఎల్ లో పొట్టు పొట్టు కొట్టిన వైభవ్.. రివార్డు ప్రకటించిన బిహార్ సిఎం




ఐపిఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే శతకం బాది.. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో రాజస్థాన్ యువ బ్యాటర్ ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అతి పిన్న వయసులో సెంచరీ కొట్టిన తొలి ప్లేయర్ గా, అతి తక్కువ బంతుల్లో శతకం సాధించిన తొలి భారత క్రికెటర్ గా, ఓవరాల్ గా రెండో క్రికెటర్ గా పలు రికార్డులను నెలకొల్పాడు. ఈ క్రమంలో వైభవ్ పై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఇక బీహార్ కు చెందిన వైభవ్ ను ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసిస్తూ.. రూ.10 లక్షల రివార్డును ప్రకటించింది.కాగా, నిన్న రాత్రి గుజరాత్ జట్టుతో జరిగిన కీలక మ్యాచ్ లో రాజస్థాన్ బంపర్ విక్టరీ కొట్టింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 209 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ కేవలం రెండు వికెట్లు కోల్పోయి గెలుపొందింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సిక్సులతో స్టేడియాన్ని హోరెత్తించాడు. మొదట కేవలం 17 బంతుల్లోనే అర్ధశతకం బాదిన సూర్య వంశీ.. తర్వాత 38 బంతుల్లోనే 7 ఫోర్లు, 11 సిక్సులతో 101 పరుగులు చేసి గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు. మరో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(70) అర్ధ శతకంతో రాణించాడు.

## భళా బెంగళూరు

**టైటిలే లక్ష్యంగా ముందుకు**

ఐపిఎల్ సీజన్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) అసాధారణ ఆటతో అదరగొడుతోంది. ఇప్పటి వరకు పది మ్యాచ్‌లు ఆడిన ఛాలెంజర్స్ ఏకంగా ఏడు మ్యాచుల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణి స్తూ వరుస విజయాలను సొంతం చేసుకుంటోంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా ఈసారి బరిలోకి దిగిన బెంగళూరు అసాధారణ ఆటతో అందరిని అశ్చర్యంలో ముంచెత్తుతోంది. సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. కోహ్లి అత్యంత నిలకడైన బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. కోహ్లి పది మ్యాచుల్లో ఇప్పటికే 443 పరుగులు చేశాడు.ఇందులో ఆరు అర్ధ సెంచరీలు కూడా ఉండడం విశేషం. సహచర ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో కలిసి దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు మెరుగైన ఆరంభాన్ని అందిస్తున్నాడు. జట్టు విజయాల్లో బెంగళూరు ఓపెనర్లు సాల్ట్, కోహ్లిలు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. దేవ్‌దుత్ పడిక్కల్ కూడా నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. కీలక ఇన్నింగ్స్‌లతో




జట్టు విజయాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు. టాప్ 3లోని బ్యాటర్లు మెరుగైన ఆటను కనబరుస్తుండడం జట్టుకు అతి పెద్ద ఊరటగా చెప్పాలి. ఇక కెప్టెన్ రజత్ పటిదార్ కూడా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటుతున్నాడు. అతనికి సీనియర్లు కోహ్లి, హాజిల్‌వుడ్, కృనాల్ పాండ్య తదితరులు సలహాలు, సూచనాలను అందిస్తున్నారు. వీరందరి అండతో పటిదార్ జట్టును విజయపథంలో నడిపించడంలో సఫలమవుతున్నాడు. యువ ఆటగాళ్లు జితేశ్ శర్మ, టిమ్ డేవిడ్‌లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు అండగా నిలుస్తున్నారు. బౌలింగ్‌లో కృనాల్, హాజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తదితరులు మెరుగ్గా రాణిస్తున్నారు. ఇలా ప్రతి ఆటగాడు తన వంతు బాధ్యతను సమర్థంగా పోషిస్తుండడంతో బెంగళూరు సీజన్‌లో టాప్‌లోకి దూసుకెళ్లింది.ట్రోఫీపై కన్ను..వరుస విజయాలతో దూకుడు మీదున్న బెంగళూ రు ఈసారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. గతానికి భిన్నంగా ఈ సీజన్‌లో ఛా లెంజర్స్ అత్యంత నిలకడైన ఆటను కనబరుస్తోం ది. ఇప్పటికే ఏడు విజయాలు సాధించి దాదాపు ప్లేఆఫ్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం ఒక్క దాంట్లో గెలిచి నా నాకౌట్‌కు చేరుకోవడం ఖాయం. ఇప్పటికే ప్లేఆఫ్ బెర్త్ దాదాపు ఖరారు కావడంతో బెంగళూరు ఇక టైటిల్‌పై కన్నేసింది. లీగ్ దశలో మరి న్ని విజయాలు సాధించి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసుకోవాలని తహతహలాడుతోంది. ప్రస్తుతం జట్టు ఆటను గమనిస్తే ఈ సీజన్‌లో బెంగళూరు టైటిల్ సాధించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. చివరి వరకు ఇదే జోరును కొనసాగిస్తే బెంగళూరు ఐపిఎల్ ట్రోఫీ కలను నెరవేర్చుకోవడం ఖాయం. టోర్నీ ఆరంభం నుంచి ఐపిఎల్‌లో కొనసాగుతున్న బెంగళూరు ఒక్కసారి కూడా టైటిల్‌ను సాధించలేదు. ఈసారి మాత్రం ఆ లోటును తీర్చుకోవాలనే లక్షంతో కనిపిస్తోంది.

# జాతీయం – అంతర్జాతీయం

## తమిళనాడు మంత్రులు
## సెంథిల్ బాలాజీ, పొన్ముడి రాజీనామాలు



ఎం.ఎల్.స్టాలిన్ నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం నుండి తమిళనాడు మంత్రులు వి.సెంథిల్ బాలాజీ, కె. పొన్ముడి రాజీనామా చేశారని, గవర్నర్ దానిని ఆమోదించారని రాజ్‌భవన్ ఆదివారం తెలిపింది. వారి రాజీనామాలను ఆమోదించాలని ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ చేసిన సిఫార్సును గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆమోదించారని రాజ్‌భవన్ ప్రకటన పేర్కొంది. సెంథిల్ బాలాజీ ఈడి దర్యాప్తును ఎదుర్కొంటున్నారు. 'పదవా లేక స్వేచ్ఛా ఏదో ఒకటి ఎంచుకోండి' అంటూ సుప్రీంకోర్టు బుధవారం స్పష్టం చేసింది.
ఒకవేళ మంత్రి పదవి నుంచి దిగిపోకపోతే బెయిల్‌ను కూడా రద్దు చేస్తామని హెచ్చరించింది. ఇక ఒక సెక్స్ వర్కర్ విషయంలో పొన్ముడి చేసిన శైవ వైష్ణవ వ్యాఖ్యలపై పెద్ద దుమారమే రేగింది. దీనిపై మద్రాస్ హైకోర్టు తర్వాత స్వయంగా విచారణ ప్రారంభించింది. ఆయనను పార్టీ కీలక పదవి నుంచి తొలగించినప్పటికీ, ప్రతిపక్ష పార్టీలు, ఇతర వర్గాల నుండి ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలనే డిమాండ్లు వచ్చాయి. ఇదివరలో సెంథిల్ బాలాజీ నిర్వహించిన ఎలక్ట్రిసిటీ శాఖను ఇకపై ట్రాన్స్‌పోర్ట్ మంత్రి ఎస్.ఎస్. శివశంకర్ నిర్వహిస్తారు. కాగా సెంథిల్ బాలాజీ నిర్వహించిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖను హౌజింగ్ మినిష్టర్ ఎస్.ముతుస్వామికి అప్పగించారు. మరోవైపు పొన్ముడి నిర్వహించిన అటవీ శాఖను పాడిపరిశ్రమ మంత్రి ఆర్.ఎన్.రాజకన్నప్పన్‌కు కేటాయించారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే పద్మనాభపురం ఎంఎల్ఎ టి.మనో తంగరాజ్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన సిఫార్సును కూడా గవర్నర్ రవి ఆమోదించారు. ఇదివరలో కేబినెట్‌ను పునర్వవస్థీకరించినప్పుడు రాజకన్నప్పన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించారు. కానీ ఇప్పుడు మళ్లీ కేబినెట్‌లోకి తీసుకుంటున్నారు. ఆయన సోమవారం సాయంత్రం 6 గంటలకు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని రాజ్‌భవన్ తన ప్రకటనలో తెలిపింది.

## భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..


భారతదేశంపై అణుబాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయుధాలకు



తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది.
తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికీ వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు.

## అట్టారి మీదుగా 509 మంది పాక్ జాతీయుల నిష్క్రమణ

పాకిస్తాన్‌కు చెందిన 12 కేటగరీల స్వల్పకాలిక వీసాదారులకు దేశం వీడివెళ్లేందుకు గడువు ఆదివారం ముగియగా శుక్రవారం నుంచి మూడు రోజుల్లో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 509 మంది పాకిస్తానీ జాతీయులు అట్టారి వాఘా సరిహద్దు మీదుగా భారత్ నుంచి నిష్క్రమించినట్లు అధికారులు వెల్లడించారు. పంజాబ్‌లో గల ఆ అంతర్జాతీయ సరిహద్దు మీదుగా 14 మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 745 మంది భారతీయులు పాకిస్తాన్ నుంఇ తిరిగి వచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గావ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ నెల 22న పర్యాటకులు సహా 26 మందిని హతమార్చిన తరువాత 'దేశం వీడివెళ్లండి' అని పాకిస్తానీ



జాతీయులకు ప్రభుత్వం నోటీస్ జారీ చేసింది. ఆదివారం అట్టారి వాఘా సరిహద్దు మీదుగా తొమ్మిది మంది దౌత్యవేత్తలు,
అధికారులతో సహా 237 మంది పాకిస్తానీ జాతీయులు భారత్‌ను వీడి వెల్లారని, శనివారం 81 మంది, శుక్రవారం 191 మంది పాకిస్తానీ జాతీయులు అలా వెళ్లిపోయారని అధికారులు 'పిటిఐ'తో చెప్పారు. కొంత మంది పాకిస్తానీలు విమానాశ్రయాల ద్వారా కూడా దేశం వదలి వెళ్లి ఉందవచ్చునని, అయితే, పాకిస్తాన్‌తో భారత్‌కు నేరుగా విమాన సర్వీసుల అనుసంధానం లేనందున వారు ఇతర దేశాలకు వెళ్లి ఉండవచ్చునని అధికారులు తెలిపారు.

### పహల్గామ్ ఉగ్రదాడి..
### 16 పాక్ యూట్యూబ్ ఛానళ్లపై నిషేధం

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తానీయులను భారత్ నుంచి వెళ్లిపోవాల్సిందిగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడికి పాల్పడిన వారికోసం భారత ఆర్మీ కాశ్మీరను జల్లెడపడుతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాదులకు సంబంధించిన ఇళ్లను ధ్వంసం చేశారు. తాజాగా భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ సహా పలువురు పాకిస్థానీయుల ఛానళ్లపై నిషేధం విధించింది. రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన కంటెంట్, తప్పుడు కథనాలను వ్యాప్తి చేసినందుకు 16 పాకిస్తానీ యూట్యూబ్ ఛానెల్‌లను నిషేధించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 3.5 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్‌లతో కొనసాగుతున్న షోయబ్ అక్తర్ యూట్యూబ్ ఛానెల్‌ను కూడా నిషేధించారు. దాదాపు 63 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న నిషేధిత ప్లాట్‌ఫామ్‌లలో డాన్ న్యూస్, సమా టీవీ, ARY న్యూస్, బోల్ న్యూస్, రఫ్తార్, జియో న్యూస్, సునో న్యూస్ వంటి ప్రధాన పాకిస్తానీ వార్తా ఛానెల్‌లు ఉన్నాయి. ఇర్షాద్ భట్టి, అస్మా షిరాజీ, ఉమర్ చీమా, మునీబ్ ఫరూక్ వంటి జర్నలిస్టులు నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్స్ తోపాటు ది పాకిస్తాన్ రిఫరెన్స్, సమా స్పోర్ట్స్, ఉజైర్ క్రికెట్, రజి నామా వంటి ఇతర ఛానెల్స్ ను నిషేధించారు.

## నీళ్లు ఇవ్వకపోతే.. నెత్తురు పారుతుంది

సింధూ జలాల నిలిపివేతకు భారతదేశం తీసుకున్న నిర్ణయంపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) చీఫ్ బిలావల్ భుట్టో జర్ధారీ మండిపడ్డారు. భారత్‌కు ఘాటు హెచ్చరికలు వెలువరించారు. ఇక్కడ సింధు జలాలు పొంగిపొర్లుతాయా? లేదా అక్కడ మీ భారతీయ రక్తం కట్టలు తెంకుంటుందా? చూద్దామా అని ఈ యువ నేత రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దిగారు. సింధూ నది పాకిస్థాన్‌ది. దీనిని ఏ శక్తి కాదనలేదు. ఇక్కడి ఈ నీటి కోసం పాకిస్థాన్ నెత్తురుపారిస్తుందని కట్టుబాట్లను వీడి పిపిపి నేత వ్యాఖ్యానించారు. శుక్రవారం ఇక్కడ జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన జనం హూషార్ మధ్య మాట్లాడారు. ఈ క్రమంలో భుట్టో ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ కానీ అంతర్జాతీయ సమాజం కానీ ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను సహించబోదని, సింధూ జలాల నిలిపివేత మోడీకే కాదు ఎవరికి సాధ్యం కాదని బిలావల్ హెచ్చరించారు. పాకిస్థాన్ తరతరాల నాగరికతకు , ప్రత్యేకించి మెహెంజోదారో శాసనాల్లో లిఖించి ఉంది. ఇక్కడి సింధూ జలాలకు పాకిస్థాన్ నిక్కమైన నిజమైన



కాపలాదారు. హక్కుదారు, హక్కును కాదనే శక్తిని తిప్పికొడుతామని పిపిపి నేత తెలిపారు. ఈ జూనియర్ భుట్టే గతంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రిగా వ్యవహరించాడు. భారత ప్రభుత్వ వైఫల్యంతో కశ్మీర్‌లో పలువురు ప్రాణాలు పోగొట్టకుంటే, దీనిని కప్పిపుచ్చుకోవడానికి మోడీ సర్కారు ఈ విధంగా నిందలకు దిగుతోందని, ఇటువంటి చర్యలు చెల్లనేరవని భుట్టో హెచ్చరించారు.

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం ..



బీరుట్ : ఇజ్రాయిల్ దళాలు మరోసారి లెబనాన్‌పై విరుచుకుపడ్డాయి. ఆదివారం బీరుట్ దక్షిణశివారు ప్రాంతాలపై ఇజ్రాయిల్ జెట్‌లు బాంబుల వర్షం కురిపించాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన మూడవ దాడి ఇది. ఆదివారం తెల్లవారుజామున దక్షిణ లెబనీస్ గ్రామమైన హల్టాలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక వ్యక్తి మరణించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. అయితే హిజ్బుల్లా సభ్యుడు లక్ష్యంగా దాడులు జరిపామని, అతను మరణించాడని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. దాడి అనంతరం ఆ ప్రాంతమంతటా భారీ ఎత్తున పొగ కమ్ముకుంది. రెండు భవనాల మధ్య ఉన్న లోహపు గుడారం వంటి నిర్మాణంపై మూడు బాంబులు పడినట్లు స్థానిక మీడియా జర్నలిస్ట్ వెల్లడించారు. పూర్తిగా దగ్ధమైన రెండు ట్రక్కుల ఫోటోలు సోషల్‌మీడియాలో కనిపిస్తున్నాయి. ప్రాణనష్టంపై నివేదికలు విడుదల కావాల్సి వుంది. ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లాకి చెందిన జిపిఎస్‌తో కూడిన క్షిపణుల నిల్వలపై దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. అటువంటి పరికరాలను నిల్వ చేయడం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది.దాడికి గంట ముందు ఇజ్రాయిల్ హెచ్చరికను జారీ చేసింది. హదత్ ప్రాంతంలోని హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. నివాసితులు ఆప్రాంతం నుండి దాదాపు 300 మీటర్ల దూరం తరలి వెళ్లాలని హెచ్చరించింది. బీరుట్‌పై దాడికి ముందు అల్–జామస్ పరిసరాల సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధవిమానాల సైరన్‌లు వినిపించాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానికులను హెచ్చరించేందుకు గాల్లోకి కాల్పులు కూడా జరిగాయని అన్నారు. పలు కుటుంబాలు ప్రాణ భయంతో పరుగులు తీశారని అన్నారు. ఇజ్రాయిల్ దాడిని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఖండించారు. కాల్పుల విరమణకు హామీ ఇచ్చిన అమెరికా, ఫ్రాన్స్‌లు ఈ దాడికి సమాధానమివ్వాలని అన్నారు. దాడులను నిలిపివేయాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.


### ఫిలిప్పినో ఉత్సవంలోకి దూసుకుపోయిన వాహనం..

వాంకూవర్‌లో శనివారం రాత్రి ఒక ఫిలిప్పినో సమాజం ఉత్సవంలో జనంమీదికి ఒక వ్యక్తి తన వాహనంతో దూసుకుపోయిన ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది వ్యక్తులు మరణించారని కెనడా పోలీసులు ఆదివారం 'ఎక్స్' పోస్ట్‌లో వెల్లడించారు. తాము దుర్ఘటన స్థలంలో 30 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశామని, అతను తమకు 'పరిచయమే' అని పోలీసులు తెలిపారు. అనుమానితుని మొదట జనం వెంటపడి పట్టుకున్నారు. ఈ ఘటనలో కొందరు గాయపడ్డారు. 'ఈ సమయంలో ఈ ఘటన ఉగ్ర చర్య కాదని మాకు నమ్మకం' అని వాంకూవర్ పోలీసులు 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈస్ట్ 41వ అవెన్యూ, ఫ్రేజర్ స్ట్రీట్ సమీపంలో శనివారం రాత్రి 8 తరువాత ఈ దుర్ఘటన సంభవించింది. ఫిలిప్పినో హీరో ఒకరి ఉత్సవం లాపులాపు డే బ్లాక్ పార్టీ ఆ ప్రదేశంలో జరుగుతోంది. 'వాంకూవర్‌లో శనివారం రాత్రి లాపులాపు ఉత్సవంలో భయానక ఘటన జరిగిందని విని దిగ్భ్రాంతి చెందాను' అని కెనడా ప్రధాని మార్క్ కార్నీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. వాంకూవర్ మేయర్ కెన్ సిమ్, బ్రిటిష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఎబీ కూడా 'ఎక్స్'లో ఇటువంటి అభిప్రాయాలే వ్యక్తం చేశారు. కెనడా ఫెడరల్ ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. బ్రిటిష్ కొలంబియాలో అతిపెద్ద వలసదారుల బృందాల్లో ఒకటైన ఫిలిప్పినో కెనడియన్ సమాజం సాంస్కృతిక సేవలకు గుర్తింపుగా ప్రావిన్స్ ప్రభుత్వం ఏప్రిల్ 27ను లాపులాపు డేగా 2023లో ప్రకటించింది.

## రష్యాకు మద్దతుగా ఉత్తర కొరియా

రష్యా–ఉక్రెయిన్ ల మధ్య జరుగుతున్న పోరులో రష్యాకు మద్దతుగా తన బలగాలను పంపినట్లు ఉత్తర కొరియా తొలిసారిగా ధృవీకరించింది. కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సైన్యం ఆధీనంలో ఉన్న రష్యన్ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో తమ దళాలు దోహదపడ్డాయని తెలిపింది. ఈ విషయాన్ని ఉత్తర కొరియా అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్ఎ)కి సోమవారం అందించిన ఒక ప్రకటనలో పేర్కొంది. పాలక వర్కర్స్ పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్, మాస్కో మరియు ప్యోంగ్యాంగ్ మధ్య పరస్పర రక్షణ ఒప్పందంలో భాగంగా ఆ దేశ నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యన్ దళాలతో పాటు యుద్ధానికి తమ దళాలను పంపారని తెలిపింది. ఉక్రెయిన్ నయా–నాజీ ఆక్రమణదారుల విధానాలను అమలు చేస్తూ ఆక్రమించిన కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి రష్యన్ సాయుధ దళాలకు సహకరిస్తూ సైన్యాన్ని మోహరించామని తెలిపింది.

## కస్తూరిరంగన్‌కు ప్రధాని మోడీ నివాళి



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. ఆయనకు మోడీ నివాళులు అర్పించారు. ఆదివారం ప్రధాని మోడీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, విద్యా రంగాలకు, ముఖ్యంగా భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కస్తూరిరంగన్ చేసిన విశేష కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని చెప్పారు. ఆయన నాయకత్వంలో ఇస్రోకు నూతన గుర్తింపు లభించిందని, ఆయన మార్గదర్శకత్వంలో పురోగమించిన అంతరిక్ష కార్యక్రమం దేశానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందని మోడీ కొనియాడారు, ప్రస్తుతం భారత్ వినియోగిస్తున్న అనేక ఉపగ్రహాలు కస్తూరిరంగన్ పర్యవేక్షణలోనే ప్రయోగించిన విషయాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. నూతన విద్యా విధానం (ఎన్ఇపి) రూపకల్పనలో డాక్టర్ కస్తూరిరంగన్ కీలక పాత్ర పోషించారని ప్రధాని తెలియజేశారు. 21వ శతాబ్దానికి అనుగుణంగా భవిష్యత్ దృక్పథంతో కూడిన విద్యా వ్యవస్థ ఆవిష్కరణకు ఆయన ఎంతో దోహదం చేశారని మోడీ చెప్పారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన, ఆవిష్కరణలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మోడీ అన్నారు. దేశ నిర్మాణం కోసం కస్తూరిరంగన్ అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని అంటూ ప్రధాని ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. అంతకు ముందు శుక్రవారం కూడా ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా కస్తూరిరంగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, దేశ శాస్త్ర, విద్యా రంగ ప్రస్థానంలో ఆయన ఒక శిఖర సమానులు అని అభివర్ణించిన విషయం విదితమే.

## పిఒకె లో ఆకస్మిక భారీ వరదలు

పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఒకె)లో రెండు రోజులుగా ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీనితో ఇక్కడి జనం అతలాకుతలం అవుతున్నది. జీలం నది జలాలను భారతదేశం తన భూభాగంలోకి విడుదల చేయడంతో ఈ వరదల ముప్పు తలెత్తిందని పాకిస్థాన్ అధికారిక నిరసన వ్యక్తం చేసింది.
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్యయుద్ధానికి తోడుగా ఇప్పుడు నదీజలాల వివాదం రగులుకుంది. పిఒకెలోని హట్టియన్ బాలాలో ఇప్పుడు జల అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. దూర ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వారు సిద్ధం అయ్యారు. భారతదేశం ప్రతీకార ధోరణితోనే జీలం నది నీళ్లను శనివారం వదిలిపెట్టిందని పాకిస్థాన్ ఆరోపించింది. ముందుగా సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దీనితో వరదల ముప్పు తలెత్తిందని తెలిపారు. పిఒకెలోని ప్రధాన నగరం ముజఫరాబాద్ పరిసర ప్రాంతాలలో నీటి మట్టం విపరీతంగా పెరిగింది. కాలువలు గట్టు తెంచుకుని ఉరుకుతున్నాయి. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని అక్కడి వారు తెలిపారు. పలుప్రాంతాలలో వాటర్ ఎమర్జెన్సీ విధించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశాలు వెలువరించారు. జీలం నది ఒడ్డునే ఉన్న హట్టియన్ ప్రాంతంలో పరిస్థితి దిగజారుతోంది. స్థానికులను అక్కడి మసీదుల మైక్‌ల ద్వారా హెచ్చరిస్తున్నారు. ఎతైన ప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాలని కోరుతున్నారు, దీనితో నది వెంబడి జనం ఉరుకులు పరుగులు , గందరగోళం నెలకొంది.కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ వద్దకు చేరిన నీరు ఉధృత రూపంలో పిఒకెలోని ఛకోటి ప్రాంతాన్ని చుట్టుముట్టింది. తమ దేశంపై భారతదేశం అప్రకటిత జల యుద్ధానికి దిగిందని అక్కడి వారు వాపోతున్నారు. ఇది పూర్తిగా అంతర్జాతీయ కట్టుబాట్లకు విరుద్ధం. కుదుర్చుకున్న నదీ జలాల ఒప్పందాలను తీసి గట్టున పెట్టడమే అని విమర్శించారు.

## ముంబయి ఇడి భవనంలో ఘోర అగ్ని ప్రమాదం

దక్షిణ ముంబయిలో ఆదివారం తెల్లవారు జామున ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కార్యాలయ భవనంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించిందని, అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదని అధికారులు వెల్లడించారు. బల్లార్డ్ ఎస్టేట్ ప్రాంతంలోని కైజర్ ఇ హింద్ భవనంలో ఆదివారం తెల్లవారు జామును సుమారు 2.31 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. ఇడి కార్యాలయం ఉన్న ఐదు అంతస్తుల భవనంలోని నాలుగవ అంతస్తులో మొదలైన మంటలు గంటలపాలు ప్రజ్వరిల్లాయని, వాటిని చివరకు అదుపు చేశారని అధికారులు వివరించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు లేచాయని, ఫర్నిచర్, కప్‌బోర్డులు, విద్యుత్ సాధనాలు ధ్వంసం అయ్యాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. పోలీస్ బృందాలు ఆ ప్రదేశంలో ఉన్నట్లు, పంచనామా నిర్వహిస్తున్నట్లు, మరింత దర్యాప్తు సాగుతున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా, తెల్లవారు జామున సుమారు 4.17 గంటలకు ముంబయి ఫైర్ బ్రిగేడ్ అగ్ని



ప్రమాదాన్ని లెవెల్ 3కి పెంచింది. దానిని ఘోర అగ్ని ప్రమాదంగా పరిగణిస్తారు. మంటల నియంత్రణకు ఎనిమిది ఫైరింజన్లు, ఆరు జెట్టీలు, వాటర్ ట్యాంకర్లు, ఇతర పరికరాలను నియోగించినట్లు ఫైర్ బ్రిగేడ్ అధికారి ఒకరు తెలిపారు. కార్యాలయం లోపల పలు పత్రాలు, పరికరాలు ధ్వంసమైనట్లుగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ లక్షణాలు కనుక మీలో కనిపిస్తే ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయినట్లేనట..

ఎంతో మంది ఆడవాళ్లు పెళ్లయిన తర్వాత ఎక్కువగా ఆలోచించేది.. అమ్మ అని ఎప్పుడు పిలిపించుకుంటామా అని.. అమ్మ అవడం అనేది ఒక అద్భుతం.. అయితే మహిళల్లో గర్భం దాల్చేటప్పుడు చాలా మందికి ప్రెగ్నెన్సీలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయట. వీటిని చూసే ప్రెగ్నెన్సీ అని కన్ఫర్మ్ చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. అయితే ఆ లక్షణాలు ఏమిటి.. అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా ప్రతి నెల ఖచ్చితంగా రావాల్సిన పీరియడ్ మిస్ అవ్వగానే డౌట్ వస్తుంది. మార్నింగ్ కూడా సిక్నెస్ మొదలవగానే కన్ఫర్మ్ అవుతుంది. వీటిని ఫస్ట్ సైన్స్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అని అంటారు. ఇక ఇవే కాకుండా ఇంకా కొన్ని లక్షణాలు కూడా ఉన్నాయి. అవి ప్రెగ్నెన్సీ మొదటి రోజుల్లోనే కనపడడం సహజం. మీరు ప్రెగ్నెంట్ ఏమో అని మీకు అనుమానంగా ఉంటే మీకు కూడా ఈ లక్షణాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోండి. కానీ అందరికీ ఈ లక్షణాలు ఉంటాయన్న రూలేమీ లేదు. ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి ఒక్కొక్కరికి ఒక్కో లాగా అనిపించడం సహజం.. అయితే ఏది ఏమైనా ఇలాంటివి కూడా ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అని చెప్పడానికి కొన్ని రకాల లక్షణాలు అని, వీటిని కూడా తెలుసుకుని ఉండడం ఎప్పటికైనా మంచిదే కదా..మొదటగా ఎక్కువసార్లు టాయిలెట్ కి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు కారణం యుటెరస్ బ్లాడర్ మీద ఒత్తిడి పెట్టడం వల్ల ఇలా జరుగుతుంది.

ఇక యుటెరస్ సైజు పెరిగే కొద్దీ సమస్య కూడా పెరుగుతుంది. అలాగే ప్రెగ్నెన్సీ మొదట్లో వజైనల్ డిశ్చార్జ్ కూడా కామనే. కానీ మొదటి మూడు నెలల్లో చాలామందికి ఎల్లో అలాగే వైట్ కలర్ లో డిశ్చార్జ్ అవుతుంది. ఇది హార్మోన్ అసమతుల్యత వల్ల జరుగుతుంది. ఇక శరీర ఉష్ణోగ్రత కూడా కొద్దిగా ఎక్కువగానే ఉంటుంది. అంటే అటు జ్వరం వచ్చిన అంత కాకపోయినా, తాకితే వేడిగా అనిపించవచ్చు. అయితే అందరికీ ఇలా జరగక పోవచ్చు కానీ జరిగినా కంగారు పడవలసినంత అవసరం అయితే ఏమీ లేదు.. ఇక ప్రెగ్నెన్సీ వస్తుందన్న టైం లో ఎక్కువగా తలనొప్పి నుండి పీరియడ్స్ టైం లో వచ్చే క్రాంప్స్ వరకు రకరకాలుగా అనిపిస్తూ ఉంటుంది. ఇది హార్మోనల్ చేంజ్ వల్ల అబ్డామినల్ క్రాపింగ్ ను కూడా ఎక్స్పీరియన్స్



చేయవచ్చు. ఇక కళ్ళు తిరగడం, నీరసంగా అనిపించడం వంటివి కూడా ప్రెగ్నెన్సీ లో కనిపించవచ్చు.. నీరసం అనేది మొదటి నెల నుండి నెలలు నిండే వరకు కూడా అవకాశాలు ఉన్నాయి.. మొదటి రోజుల్లో కొద్దిగా స్పాటింగ్ కూడా కనిపించవచ్చు. ఇందులో గర్భం పోయిందేమో అన్న ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీనిని ఇంప్లాంటేషన్ బ్లీడింగ్ అంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే ఫర్టిలైజర్ ఎగ్ యుటెరస్ లైనింగ్ కు అతుకున్నప్పుడు ఒక్కోసారి ఇలా జరగవచ్చు. ఇక రోజుల తరబడి అలాగే ఉంటే ఖచ్చితంగా డాక్టర్ ను కలవాల్సి ఉంటుంది..

## ఈ పచ్చడి తింటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోండి...



మామిడికాయను కడిగి కాయను బాగా తుడిచి ముక్కలు కింద కొట్టి, మెంతి గుండ, కారం నూనె ఇలా కావలసిన పదార్థాలు తో కలిపి తయారు చేసుకోని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఎన్ని ఏళ్లు అలా వది లేసిన అవి పాడై పోకుండా ఉంటాయి ఈ పచ్చడి వల్ల ఇంకా లాభాలు ఉన్నాయి.ఇది ఆరోగ్యానికి చాలా మంచిది అని న్యూట్రిషనిస్ట్ చెప్పడం జరిగింది. ఇది బ్లోటింగ్ వంటి తగ్గించడం మాత్రమే కాకుండా ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. అలాగే కొవ్వు కూడా పూర్తిగా కరిగించడానికి ఉపయోగ పడుతుంది.పచ్చడి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది అని నిపుణులు అంటున్నారు. ఇది పీహెచ్ లెవల్స్ ను తగ్గిస్తుంది మరియు ఇమ్యూనిటి ని పెంచుతుంది దీని కారణంగా చెడు బ్యాక్టీరియా ఉండడానికి వీలు అవ్వదు తద్వారా మీ రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల సరిగా డైజేషన్ కూడా అవుతుంది అయితే చాలా మంది రోటి లో కానీ రైస్ లో కానీ ఈ పచ్చడిని తీసుకోవడం మనం చూస్తూ ఉంటాం అయితే ఫైబర్ కలిగి ఉన్న రోటీ లేదా రైస్ లో ఈ పచ్చడిని తీసుకోవడం వల్ల జీర్ణం సరిగా అవుతుందని దీని వెనకాల ఉండే నిజం. కాబట్టి అరుగుదల సమస్యలు తొలగించుకోవడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది. ఎప్పుడైనా డైజేషన్ సరిగ్గా అవ్వ లేదని మీకు అనిపిస్తే కొద్దిగా పచ్చడి తీసుకుంటే కూడా బాగుంటుంది. కాబట్టి మీరు ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల లాభం కూడా పొందొచ్చు.దీనితో మీ జీర్ణ సమస్యలు తగ్గి పోతాయి. పైగా మంచిగా జీర్ణం అవ్వడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది.మీ ఒంట్లో విటమిన్స్ తక్కువగా ఉంటే మీరు ఇంట్లో తయారు చేసిన ఈ పచ్చడి తింటే తప్పకుండా మీ ఇంట్లో విటమిన్ బి మరియు విటమిన్ డి3 ప్రొడక్షన్ జరుగుతుంది. ఈ పచ్చడి తీసుకోవడం వల్ల ఈ విటమిన్స్ ఒంట్లో చేరడానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది కనుక విటమిన్స్ పొందడానికి మీరు పచ్చడిని ఉపయోగించ వచ్చు.పచ్చళ్ళు తీసుకోవడం వల్ల మనకి అవసరమైన ఎ 12 మరియు విటమిన్ డి 3 ప్రొడక్షన్ జరుగుతుంది

## పీరియడ్స్ సమయంలో వాక్సిన్ తీసుకోవచ్చా..?



ప్రపంచంలో ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెట్టిన వ్యాధి కరోనా.. దీనివల్ల యావత్ ప్రపంచం స్తంభించిపోయింది.. ఒక టైంలో ప్రపంచం అంతమైపోతుందన్న సందేహం కూడా కలిగింది.. మన దేశంలోనే కాదు ప్రపంచ మొత్తం కూడా లాక్ డౌన్ అనే పద్ధతిని ప్రవేశ పెట్టి ఈ మహమ్మారిని పారద్రోలాలని ప్రయత్నం చేశారు.. ఇందులో దాదాపు సగం వరకు సక్సెస్ అయినా మళ్లీ ఇప్పుడు రెండో దశ రూపంలో ఈ మహమ్మారి మళ్లీ ఈ ప్రపంచాన్ని వణికిస్తోంది.. ఇంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా గుడ్ న్యూస్ ఏమిటంటే ఈ మహమ్మారి వ్యాక్సిన్ ని కనిపెట్టడం.. మొదటి దశలో ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు మన దగ్గర సరైన ఆయుధం లేదు కానీ రెండోదశలో సరైన ఆయుధం ఇప్పుడు వ్యాక్సిన్ రూపంలో మన చేతిలో ఉంది.. ఇప్పటివరకు 40 ఏళ్ల పైబడిన వారు ఈ వ్యాక్సిన్ ని రెండు దశలుగా అందుకోగా, ఈ మే 1 నుంచి 18 సంవత్సరాలు పైబడినవారికి ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ నీ అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.. ఈ నేపథ్యంలో కొంతమంది మనసులో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అందులో కొన్ని ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం తెలుసుకుందాం..18 సంవత్సరాల పైబడిన పెళ్లికాని అమ్మాయిలు ఈ వ్యాక్సిన్ ను తీసుకోవచ్చా అనే ప్రశ్న ప్రతి ఒక్క అమ్మాయి లో ఉత్పన్నమవగా డాక్టర్లు తమ విడత రాగానే వెంటనే వ్యాక్సిన్ ని తీసుకోవాలని సూచిస్తున్నారు.. పెళ్లై పిల్లలు ఉన్న స్త్రీలు కూడా ఈ వ్యాక్సిన్ కి అర్హులు అంటున్నారు.. ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకునేవారు ఈ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత గాని, ముందు గాని మూడు నెలల గ్యాప్ మెయింటైన్ చేయాలి అని చెప్తున్నారు.. అలాగే కృత్రిమ గర్భధారణ కోసం ప్రయత్నిస్తున్న వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవద్దు.. మీ డాక్టర్ను సంప్రదించి దీని మీద ఒక నిర్ణయం తీసుకోమని సూచిస్తున్నారు నిపుణులు.. అలాగే పీరియడ్స్ ఉన్న టైంలో ఈ వ్యాక్సిన్ ను తీసుకువచ్చా అంటే నిరభ్యంతరంగా తీసుకోవచ్చు అని చెబుతున్నారు..

## చాక్లెట్స్ తింటే లైంగిక సమస్యలు తగ్గుతాయా?



చాక్లెట్స్ అంటే ఇష్టపడని వాళ్ళు ఉండరేమో.. వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ చాక్లెట్స్ ను తింటారు.. ఆకర్షించే ఆకారం, రుచి అలా ఉంటుంది..అందుకే ఇప్పుడు చాలా మంది తమ సన్నిహితులను కలుసుకోవాలని అనుకుంటే తియ్యని అనుభూతి పంచుకుందాం అంటూ చాక్లెట్స్ ను తింటారు. ఇలా ఒక్కటేమిటి ఎన్నో శుభకార్యాలకు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉందా.. ఎటువంటి లాభ నష్టాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. చాక్లెట్స్ ను తీసుకోవడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే డార్క్ చాక్లెట్స్ వల్ల చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయట అవేంటో ఇపుడు ఒకసారి చూద్దాం.. మానసిక ఒత్తిడి, మెదడు చురుగ్గా పని చేయడంలో ఉపయోగపడుతుంది. చాక్లెట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. శరీరంలో ఎన్నో రకాల వ్యాధులతో పోరాడటంతోపాటు ఇమ్యూనిటీ పవర్ను పెంచుతుంది. డార్క్ చాక్లెట్స్‌లో ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి సహజంగా పండ్లు, కూరగాయలు, ధాన్యాలలో లభిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ, నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.. చర్మం యొక్క రంగును కూడా పెంచడంలో ఈ చాక్లెట్స్ మంచి మెడిసిన్..కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు సమస్యను అరికడుతుంది. మెదడులో ఆనందాన్ని కలిగేం ఎండోర్ఫిన్లను రిలీజ్ చేస్తుంది. మహిళలు పీరియడ్స్ సమయంలో చాలా డల్‌గా ఉంటుంది. ఆ సమయంలో డార్క్ చాక్లెట్ తినడం చాలా మంచింది. డార్క్ చాక్లెట్‌లో షుగర్ స్థాయి కూడా తక్కువగానే ఉంటుంది. డార్క్ చాక్లెట్లు చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగిస్తారని జర్మన్ పరిశోధకులు వెల్లడించారు. చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్స్ అల్ట్రావయోలెట్ రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.. దాంతో చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది.మెదడులో ఉండే సెరటోనిక్ హార్మోన్ స్థాయిని పెంచి మనసులో రేకెత్తె ఆందోళనను తగ్గిస్తుంది.. బరువు తగ్గాలని భావించే వారు ఈ చాక్లెట్స్ ను తినవచ్చు.. అన్నిటి కన్నా ముఖ్యమైన మగవాళ్ళకి శృంగార సామర్థ్యం పెంచేందుకు ఇవి అద్భుతమైన మెడిసిన్..

## వ్యాక్సిన్ పడితేనే డేటింగ్!



ఇప్పుడంతా కరోనా కాలం. చేయి చేయి కలపలేం... మాస్క్ లేకుండా మాట్లాడలేం. మనిషిని మనిషి ముట్టుకోవాలంటేనే 'చచ్చేంత' భయం. అది బయటవారినైనా... మనసుకు నచ్చినవారైనా భౌతిక దూరం తప్పనిసరైపోయిన దుస్థితి. ఇప్పటికే 'లిప్ లాక్'లు తగ్గి... 'లాక్‌డౌన్లు' ఎంటరయ్యి ఏడాది దాటిపోయింది. ప్రేమ జంటలు... కొత్త జతగాడిని కోరుకొనేవారు... ఓ ముద్దూ ముచ్చట లేకుండా ఎన్ని రోజులని విరహ తాపంతో నెట్టుకొస్తారు..! అందుకే మళ్లీ డేటింగ్ యాప్‌ల్లో బిజీ అయిపోయారు. సరైన జతగాడిని వెతుక్కొనే పనిలో సరికొత్త నిబంధనలనూ తీసుకొచ్చారు. అదేంటంటే... 'వ్యాక్సిన్ వేయించుకొంటేనే డేటింగ్' అని! లండన్‌కు చెందిన 'ఎలేట్ డేట్' తాజా పరిశోధన ప్రకారం... వ్యాక్సిన్ తీసుకోనివారితో డేటింగ్ చేసేది లేదని 60 శాతం మంది తేల్చి చెప్పేశారట! మెచ్చినవారితో సరదాగా డిన్నర్‌కు వెళ్లాలన్నా... సహజీవనం చేయాలనుకున్నా... లేదంటే జీవిత భాగస్వామి కోసం వెతకాలన్నా కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారితోనేట! డేటింగ్ యాప్స్‌లో ఈ ట్రెండ్ ఇటీవల అనూహ్యంగా 238 శాతం పెరిగిందట! దీంతో 'టిండర్, ఓకే కుపిడ్, కాఫీ మీట్స్, బంబుల్' తదితర చాలా డేటింగ్ యాప్స్ యూజర్స్ అభిరుచులు, ఆశిస్తున్న అంశాల్లో 'వ్యాక్సిన్'కు కూడా చోటు కల్పించాయి. అంటే 'వ్యాక్సిన్ తీసుకున్నారా..? తీసుకోవాలనుకొంటున్నారా? లేదా?' అనే డ్రాప్‌డౌన్ తరహా బాక్స్‌లు జతచేసినట్టు ప్రముఖ ఆంగ్ల పత్రిక 'గార్డియన్' తన కథనంలో పేర్కొంది. "అరవై శాతానికి పైగా యూజర్లు వ్యాక్సిన్ వేసుకొంటేనే డేటింగ్‌కు సై అంటున్నట్టు మా పరిశోధనలో తేలింది. 'వ్యాక్సినేషన్, యాంటీబీడీస్,

షాట్స్'... పదాలు ఇప్పుడు కొత్తగా వచ్చి చేరాయి" అంటారు 'ఎలేట్ డేటింగ్' యాప్ యజమాని సంజయ్ పాంచాల్.
అమెరికాలో అయితే సిరంజి ఎమోజీ బాగా ట్రెండ్ అవుతుందట. ఇక 'డబుల్ డోస్' వ్యాక్సిన్ తీసుకున్నట్టు మీ ప్రొఫైల్‌లో ఉంటే ప్రపోజల్స్ కూడా రెట్టింపు స్థాయిలో వస్తున్నాయట. అలాగే కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న యూజర్లకు లైక్‌లు కూడా అధికంగా ఉంటున్నాయని 'ఓకే కుపిడ్' సంస్థ తెలిపింది. అసలు వేక్సినే వద్దనేవారి వంక ఎవరూ చూడడంలేదట. మొత్తంమీద డేటింగ్ యాప్స్ యూజర్లు 'వ్యాక్సిన్ వేసుకున్నావారు'... 'వేసుకోనివారు'గా విడిపోయారు. మరి మీరు?

## వర్క్ ఫ్రమ్ హోమ్ సూట్



'వర్క్ ఫ్రమ్ హోమ్'... లాక్‌డౌన్‌ల పరంపరలో దాదాపు ఉద్యోగస్తులందరికీ అనుభవంలోకి వచ్చిన 'ట్రెండ్' ఇది. ఆఫీసుకు వెళ్లేటప్పుడంటే లెక్కకు మించిన వెరైటీ డ్రెస్సులున్నాయి. వారిని ఆకట్టుకొనేందుకు ఫ్యాషన్ బ్రాండ్స్ ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో మార్కెట్‌ను ముంచెత్తాయి. మరి ఇప్పుడు చాలామంది ఇంట్లో కూర్చొనే కదా పని చేసేది! అలాంటప్పుడు ఇక రంగురంగుల డ్రెస్‌ల అవసరమేముంటుంది? నైట్ డ్రెస్‌లాంటివేవో వేసుకుని 'వర్క్ ఫ్రమ్ హోమ్' నడిపించేయచ్చు కదా! నిజమే! కానీ 'జూమ్' మీటింగ్‌లు తాజా వర్క్ కల్చర్‌లో భాగమైపోయాయి. అదే సమయంలో గంటలకు గంటలు కదలకుండా ఒకేచోట కూర్చొని పని చేయాల్సిన పరిస్థితులు వచ్చిపడ్డాయి.

అలాంటప్పుడు సౌకర్యవంతమైన, ధారాళంగా గాలి ఆడే దుస్తులు ధరించకపోతే ఇంట్లోనే ఉన్నా కొత్త సమస్యలు తలెత్తుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొనే ఇప్పుడు ఫ్యాషన్ డిజైనర్లు నయా వెరైటీలు తీసుకువస్తున్నారు. అలాంటి సరికొత్త కలెక్షనే ప్రముఖ డిజైనర్ రీతూ కుమార్ రూపొందించిన 'బేసిక్స్'. పని ప్రదేశం మారినప్పుడు దానికి తగినట్టుగా వస్త్రధారణ కూడా మారాలంటారు ఆమె. ఆ క్రమంలోనే సంప్రదాయ, పాశ్చాత్య మేళవింపుతో ఈ నయా కలెక్షన్ తెచ్చారు. సౌకర్యంతో పాటు మన్నిక, నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్ వీటి ప్రత్యేకత.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రెస్సులు..



ప్రస్తుతం పెరిగిపోతున్న కాలుష్యం ఆ యువతుల మనసును కదిలించాయి. కాలుష్యంతో ఏర్పడే సమస్యల గురించి ప్రపంచ పర్యావరణ వేత్తల ఆందోళనను ఆ నేజిరియా యువతులను తాకాయి. దీంతో వారు ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు నడుం బిగించారు. వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ఫ్యాషన్ బుల్ డ్రెస్సులు, బ్యాగులు రూపొందిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. నైజీరియాకు చెందిన 15 ఏళ్ల ఎసోహి ఒజిగ్బో 'ట్రాషన్ షో' ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎలా నివారించవచ్చనే విషయాన్ని చెబుతుంది.నైజీరియాలోని లాగోస్ నగరానికి చెందిన కొంతమంది టీనేజర్లు ఎసోహి ఒజిగ్బో నాయకత్వంలో ఒక బృందంగా ఏర్పడి ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఓ కార్యక్రమం చేపట్టారు. చెత్తడబ్బ, డ్రైనేజీ నీళ్లల్లో తేలియాడే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను జాగ్రత్తలు పాటిస్తూ సేకరించి, ఉపయోగపడే వస్తువులు, ఫ్యాషనబుల్ దుస్తులను తయారు చేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల డ్రస్‌లను 'గ్రీన్ ఫింగర్స్ వైల్డ్ లైఫ్' అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'ట్రాషన్ షో' పేరిట ప్రదర్శించారు. వినూత్న ఐడియాతో వీరు రూపొందించిన ఈ ప్లాస్టిక్ వస్త్రాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. ఈ షోలో ఫ్యాషన్ డ్రెస్సుల మాదిరిగానే ప్లాస్టిక్ వ్యర్థాలతో రంగురంగుల షాపింగ్ బ్యాగ్స్, చెత్తడబ్బల వంటి వాటినీ తయారు చేసి షాపింగ్ మాల్స్ వద్ద విక్రయిస్తున్నారు. ఇక ఈ విషయం పై ఒజిగ్బో.. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. లాగోస్ నగరం వాణిజ్య రాజధాని కావడంతో ఇక్కడ నివసించే జనాభాకు తగ్గట్టు ప్లాస్టిక్ వాడకం కూడా అధికంగా ఉంటుంది. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు చిన్న చిన్న డ్రైనేజీల నుంచి నదులు, సముద్రాల్లో నీటి ప్రవాహానికి అడ్డుపడుతూ.. మరోపక్క నీటిపై చాపలా తేలుతున్నాయి. ఫలితంగా జలచరాల మనుగడకు ముప్పుగా ఉన్నాయి. . రోజురోజుకి ఈ సమస్య పెరుగుతుందే కానీ తగ్గడంలేదు. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలని ఆలోచించాం. ఈ క్రమంలోనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరించి .. శుభ్రంగా కడిగి వాటిని చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించి ఫ్యాబ్రిక్ తో కలిపి కుట్టి మోడల్ వస్త్రాలు, బ్యాగులు రూపొందిస్తున్నాం. మేము రూపొందించిన వాటిని ప్రదర్శించేందుకు ట్రాషన్ షో మంచి వేదిక అయింది. మేమంతా టీనేజర్లం.. ఈ ప్రపంచాన్ని మార్చగల శక్తి మాలో ఉంది. అందుకే స్వీడిష్ పర్యావరణ కార్యకర్త గ్రేటా థన్ బర్గ్ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ముందుకు సాగుతున్నాము" అని చెప్పారు.

## ఈ చిట్కాలతో మీ జుట్టు నల్లగా నిగ నిగలాడటం ఖాయం....



అర కప్పు వేయించిన దాల్చిన చెక్క పొడి తీసుకోని అందులో అర కప్పు క్యారియల్ ఆయిల్ కానీ, కండిషనర్ కానీ కలపండి.ఈ మిశ్రమాన్ని మీ తడి జుట్టుకి అప్లై చేయండి.ఒక గంట అలాగే వదిలేసి ఆ తరువాత కడిగేయండి.ఇలా రోజు చేస్తే జుట్టు నిగ నిగ లాడుతుంది.అలాగే రెండు కప్పుల నీరు తీసుకోని ఆ నీటిలో అర కప్పు చామోమిల్ టీ ఆకులు వేసి మరిగించి ఒక గంట మూత పెట్టి అలా వదిలేయండి. ఇక ఆ మిశ్రమం పూర్తిగా చల్లారిన తరువాత మీ జుట్టునంత ఒక సారి తడపండి.ఇప్పుడు ఈ తడి జుట్టు మీద ఈ టీని కనీసం పది సార్లు పోయండి.ఆ తరువాత చల్లని నీటితో జుట్టుని వాష్ చెయ్యండి. రెండు కప్పుల నీటిని మరిగించి అందులో రెండు టేబుల్ స్పూన్ల కాఫీ పౌడర్ వేసి బాగా కలిపి మూత పెట్టేయండి. డికాషన్ బాగా స్ట్రాంగ్ గా ఉండాలి. ఇది చల్లారాక అందులో కొద్దిగా హెయిర్ కండిషనర్ వేయండి.ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్ లో పోసి జుట్టు మీద స్ప్రే చేస్తూ జుట్టు అంతా ఈ మిశ్రమం తో కవర్ చేయండి.ఒక గంట అలాగే వదిలేయండి. ఆ తరువాత చల్లని నీటితో హెయిర్ వాష్ చేసేసుకోండి.

ఒక కప్పు నీటిలో నాలుగు టేబుల్ స్పూన్ల ప్యూర్ హెన్నా పౌడర్ ని కలిపి ఎనిమిది గంటలు నానబెట్టండి. రాత్రంతా కూడా ఉంచవచ్చు. మరునాడు పొద్దున్న రెండు టీ స్పూన్ల బ్లాక్ టీ ఆకులని నీటిలో మరిగించి ఆ నీటిని చల్లారనివ్వండి.చల్లారాక, ఆ నీటిని హెన్నా పేస్ట్ లో కలపండి.ఇప్పుడు ఈ మిశ్రమంలో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ ఉసిరి పొడి కలపండి.అన్నీ బాగా కలిసి స్మూత్ పేస్ట్ వచ్చే వరకూ కలపండి.చేతులకి గ్లోవ్స్ వేసుకుని అప్లికేటర్ బ్రష్ తో ఈ పేస్ట్ ని జుట్టుకి పట్టించండి.ఒక గంట అలాగే వదిలేయండి.ఆ తరువాత మైల్డ్, సల్ఫేట్ ఫ్రీ షాంపూ తో తల స్నానం చేసుకోండి. ఇలా నెలకోసారి తల స్నానం చేస్తే జుట్టు నిగారిస్తుంది.

## జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు పై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో పారిశుధ్యం తడి పొడి చెత్త సేకరణ ప్లాస్టిక్ నివారణపై ఆర్పీలు వార్డు ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అర్బన్ హౌసింగ్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కరెంటు నీళ్లు డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయన్నారు లబ్ధిదారులకు కేటాయించిన ఇండలో ఉండే విధంగా చొరవ తీసుకోవాలని వేసవికాలం దృశ్య పట్టణం వార్డులలో మొక్కల సంరక్షణ మీరు అందించాలన్నారు జగిత్యాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పెండింగ్ పనుల విషయంలో ఆలస్యానికి గల కారణాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన డి ఈ నాగేశ్వరరావు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు...

ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్
జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి మండలంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు మంగళవారం 29 ఏప్రిల్ 2025 రోజున పెగడపల్లి మండలంలోని తెలంగాణ భూ భారతి ఆర్ఓఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సు పెగడపల్లి మండలంలోని రైతు వేదిక లో నిర్వహించగా భూ భారతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు రైతులకు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు ప్రతి గ్రామముకు ఒక జిపిఓను నిర్ణయించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు భూ భూ భారతి ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండెన్సీ పనులు సులభంగా అయితాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ పెగడపల్లి తహసిల్దార్ రవీందర్ ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## నేటి లేగ దూడలే - రేపటి పాడి పశువులు



మధిర ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మధిర మండల పరిధిలో రాయపట్నం, రొంపిమళ్ళ గ్రామాలలో మధిర మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పశు వులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాల శిబిరాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సహాయక సిబ్బంది రైతులకు లేగ దూడల సంరక్షణ మీద అవగాహన కల్పించినారు పుట్టిన లేగ దూడలకు మొదటి మూడు రోజులు ముర్రుపాలు త్రాగిస్తే దూడలు త్వరగా పెరిగి రోగ నిరోధక శక్తి కలిగి ఆరోగ్యవంతంగా ఉంటాయని దూడలలో మరణాలు ఎక్కువగా నీళ్ల విరోచనాలు ద్వారా నీరసించి శరీరంలో రీహైడ్రేషన్ కలుగుతుందని కావున వేసవిలో నీళ్లు అందుబాటులో ఉంచి నీడలో చెట్ల కింద కట్టివేయాలని పశుపోషకులకు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ రఫీ అహ్మద్, యర్రా లక్ష్మణరావు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ కొండలరావు, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు

## మధిర ఇండోర్ స్టేడియంలో కబడ్డీ మరియు బ్యాట్మెంటన్ లో సమ్మర్ క్యాంప్



మధిర ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు, క్రీడాకారులకు మధిర మండలంలో గల ఇండోర్ స్టేడియంలో సింథటిక్ మ్యాట్ పై కబడ్డీ, బ్యాట్మెంటన్ లో ప్రతి క్రీడలో నైపుణ్యం కలిగిన కోచ్ లను ఏర్పాటు చేసి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సునీల్ రెడ్డి ఆదేశాలతో మే 1 నుండి జూన్ 6 వరకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి శిబిరాలు పిల్లలకు శారీరక ఫిట్నెస్, సృజనాత్మకతను పెంచుకోవడానికి సహాయపడతాయి పిల్లలు ఆనందంగా గడుపుతారు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా సమయాన్ని గడుపుతారు అని మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలియజేశారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలనీ వెంటనే మీ పేరు, మీ పిల్లల పేర్లు నమోదు చేసుకోవాలి మధిర ఇండోర్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్చార్జి చిన్ని కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, బ్యాట్మెంటన్ కోచ్ సునీల్ తెలియజేశారు.

## మండల అధ్యక్షుడుపై సొంత పార్టీ నాయకుల దాడి..

కాంగ్రెస్ నాయకులతో నా భర్తకు ప్రాణహాని ఎమ్మెల్యే మమ్మల్ని కాపాడండి మహాప్రభువు పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని భార్య.



పరకాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ సమావేశానికి హాజరై తన నివాసానికి తిరిగి వస్తుండగా నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో ఉన్న రైస్ మిల్ వద్ద ఒక ఆల్టో కారు, పల్సర్ బైక్ పై నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోనే వెంకటేష్ లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ను అటకాయించి అతనిపై బండలు వేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని, తన భర్తకు వారితో ప్రాణహాని ఉందని, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ భార్య నర్సక్క పల్లి ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుంటాడని ఆయన పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని అలాంటి వ్యక్తిపై తన పార్టీలోని వ్యక్తుల దాడి చేయడం తీవ్ర విషాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో తన భర్తకు ప్రాణహాన్ని ఉందని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని. నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని..వాటర్ ట్యాంక్ ఎక్కి హల్చల్

ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి చనిపోతానంటూ హల్చల్ చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, వెలుగుపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బయ్య కనకయ్య జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్లో ఉంటున్నాడు. ఇటీవల ఇందిరమ్మ ఇల్లు కోసం గ్రామానికి వచ్చి దరఖాస్తు చేశాడు. అధికారులు విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్చల్ చేశాడు. దీంతో గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎలాగైనా ఇల్లు ఇప్పిస్తామంటూ బతిమిలాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడు కిందికి దిగాడు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని గ్రామానికి చెందిన ఓ రాజకీయ పార్టీ నేత తన వద్ద డబ్బులు కూడా తీసుకుని మోసం చేశాడని వాపోయాడు. మొద

## చెన్నమనేని విద్యాసాగర్ రావు మెట్పల్లి ప్రాంతానికి అభివృద్ధికి కృషి...

చెన్నమనేని విద్యాసాగర్ రావుకు లేఖ రాసిన ఆర్మూర్ రాజేష్



మేట్ పల్లి ఏప్రిల్ 29 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ బోయవాడకు చెందిన మెట్పల్లి ఆర్టీసీ డిపో రిటైర్డ్ డ్రైవర్ ఆర్మూర్ రాజేష్ మహారాష్ట్ర మాజీ గవర్నర్ కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ హోంశాఖ సహాయ మంత్రి మెట్పల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చెన్నమనేని విద్యాసాగర్ రావు ఉన్న గౌరవంతో అభిమానంతో వారికి లెటర్ రాశారు ఇందులో భాగంగా వారు మెట్పల్లి ప్రాంతం ఎంతో అభివృద్ధి చేశారని కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేశారని గతంలో తాను పేదరికంతో బాధపడుతుంటే ఆర్టీసీలో ఉద్యోగం ఇప్పించాలని అలా తన కుమారుని కి వారి సంస్థలో మంచి ఉద్యోగం ఇచ్చారని ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నామని వారి దయతో ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉన్నామని అదే విధంగా వారి కుమారుడు చెన్నమనేని వికాస్ రావు వారి అడుగుజాడల్లో నడిచి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుంటున్నట్లు చిన్నమనేని విద్యాసాగర్ రావు కి లెటర్ ద్వారా వారి ఆత్మీయ కోరికను పంపించాలని తెలిపారు

## బాధిత కుటుంబాలను పరామర్శ ఝాన్సీ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి ):మండలం సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్ , పన్యా నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోక్య నాయక్ ,అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబాలను ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి , మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి , నంగునూరి అశోక్, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారే




ఏప్రిల్ 29 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పూసి కుంట గ్రామంలో మూడు హైలైవులు బ్రిడ్జిలను ప్రారంభించాల్సి ఉండగా 15 కోట్ల రూపాయలతో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం శంకుస్థాపన తనకు తెలియకుండా ఎలా కార్యక్రమానికి నిర్వహిస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే అంటే పిచ్చోడు అనుకున్నారా లేదా నేను చచ్చిపోయాను అనుకున్నారా అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి తుమ్మల ఎమ్మెల్యేను శంకుస్థాపన చేయవలసిందిగా కోరడంతో సారీ సార్ మీరంటే మాకు అభిమానం ఉ ంది అన్నారు మంత్రి తుమ్మల తన కారులో తీసుకొని వెళ్లి సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది

## ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్...



కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగని శంకర్ కారోబార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### టివిఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



మధిర ఏప్రిల్, 29 (వుదయం ప్రతినిధి) కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన యాత్రికులపై ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంలో 27 మంది భారతీయ పర్యాటకులు మరణించటం చాలా బాధాకరమని ఇటువంటి ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతి వర్ధిల్లాలి, భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ మధిర పురవీధుల్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర టీవీఎం వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు లింగంపల్లి వెంకాయమ్మ, వాకర్స్ క్లబ్ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకేరు ఇసుక మాయం

**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత..**
**పట్టించుకోని అధికారులు..**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ సీరోల్ మండలంలోని చిలుకోయలపాడు,ములకలపల్లి,ఆకేరు ఏరులో ఇసుకను అక్రమార్కులు మాయం చేస్తున్నారు.. ప్రభుత్వ ఖజానాన్ని అక్రమార్కులు దండుకుంటుంటే అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు స్థానికులు విమర్శిస్తున్నారు.. రాత్రి సమయంలో వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లుతో ఖమ్మం జిల్లాకు , మహబూబాబాద్ జిల్లాకు తరలించి అక్రమ సంపాదన చేసుకుంటున్నారు...ఒకపక్క రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తుంటే.. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు ఇసుక లేకుండా అక్రమార్కులు తోడిస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలని.. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కోరత లేకుండా చూడాలని కోరుతున్నారు..

## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి

-తాగునీటి సమస్య పరిష్కారంలో గత పాలకులు విఫలం
-గోదావరిలో సినరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి
-ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్





ధర్మపురి ఏప్రిల్ 29(వుదయం విలేకరి): తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని,తాగునీటి సమస్య పరిష్కారంలో గత పాలకులు విఫలమాయ్యారని,గోదావరిలో సినరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు .మంగళవారం పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5 వార్డు,13 వ వార్డుల్లో అధికారాలు,నాయకులతో కలిసి పర్యటించారు .వార్డులో త్రాగు నీరు,డ్రైనేజీ,విద్యుత్తు వంటి తదితర సమస్యల పైన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, నూతనంగా బోర్వెల్స్ కూడా వేయించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు తలపున గోదావరి ఉన్న నీటిని అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. చింతా మణి చెరువు కట్టను ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తామని,గోదావరి నుండి చింతామణి చెరువులో నీటిని నింపడానికి ఉన్న పైప్ లైన్ మరమ్మతులు చేయిస్తామని, లైట్లు,ఓపెన్ జిమ్ వంటి సమస్యలను నా దృష్టికి తీసుకురా వడం జరిగిందన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిష్క రిస్తామని తెలిపారు. గోదావరిలో మురికి నీరు చేరకుండా సివరెజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా 17 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ధర్మపురికి శాశ్వత మంచి నీటి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ నబట్ల దినేష్,వేముల రాజేష్,చీపురుశెట్టి. రాజేష్ ,సిపతి సత్యనారాయణ,ఎండి రఫీయొద్దీన్, జే.సుముఖ్, ఓజ్జల. లక్ష్మణ్,గాజు.సాగర్, ఆసెట్టి. శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



పరకాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): భూభారతి చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకోవడం ద్వారా భూ సమస్యలను విచారించి హక్కులు పొందడానికి భూభారతి చట్టం తోడ్పడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరకాలలోని ఆర్ఆర్ గార్డెన్ లో భూభారతి-నూతన ఆర్వోఆర్ చట్టం పై పరకాల మండలం పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులు, ప్రజలకు చదివి వినిపించారు. ఈ సదస్సులో పరకాల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు తాము గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్, అధికారాలకు వివరించగా ఆర్డీవో సమాధానమిచ్చారు. రైతులు ప్రజలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను రైతులు, ప్రజలు తెలుసుకోవాలన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను అందించామని, అందులోని ప్రతి సెక్షన్ గురించి సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి అన్ని అంశాలు జూన్ రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా అప్పీల్ చేసుకున్నట్లయితే వాటిని విచారించి చట్టం ద్వారా తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అవగాహన సదస్సులలో పాల్గొన్న రైతులు, ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, హనుమకొండ అర్బన్ ప్రాంతం తో పాటు పరకాల టౌన్ కు సంబంధించి రైతులు, ప్రజలు సూచించిన విధంగా సాదాబైనామా దరఖాస్తుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో భూభారతి ఆన్లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుందని, భూ సమస్యల పరిష్కారం కోసం పోర్టల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులతో పాటు పరకాల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు కార్లు ఢీ.. ఒకరు మృతి



రెండు కార్లు ఎదురెదురుగా అతి వేగంతో ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..దక్షిణ కొరియా నుండి ఇండియా పర్యటనలో భాగంగా భద్రాచలం పరిసర ప్రాంతాలు సందర్శించేందుకు ముగ్గురు వ్యక్తులు ఒక గైడును వెంట బెట్టుకొని కారులో భద్రాచలంనకు బయలుదేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలానికి చెందిన వానపాకుల సాంబశివరావు హైదరాబాద్లో డ్రైవర్గా పనిచేస్తూ, నాలుగు రోజుల క్రితం బూర్గంపాడు మండలం, వేలేరులోని తమ బంధువుల ఇంట శుభకార్యానికి వచ్చాడు. అనంతరం తన భార్య శ్రీలత, మరదలు సంధ్య లతో కలిసి కారులో హైదరాబాద్ బయలుదేరాడు.

అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన వినోభానగర్ సమీపంలో రెండు కార్లు అతివేగంతో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్లు అందించిన సమాచారం మేరకు 108 వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి గాయపడిన దక్షిణ కొరియా వాసులు ఖమ్మంలోని సురక్ష హాస్పిటల్లో తక్షణ వైద్యం పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన వానపాకుల సాంబశివరావు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హామీల అమలులో 'కూటమి' ఘోర వైఫల్యం




**తాడేపల్లి:** రాష్ట్రంలో 'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైఎస్సార్‌సీపీ పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించారని మాజీ మంత్రి, పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున వెల్లడించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు

**ఆ బాధ్యత పార్టీపై ఉంది:**

రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్దేశించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండేలా పార్టీని సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, ప్రజల గోడు పట్టించుకోని నిర్లక్ష్యం తాండవిస్తోందని, దీనిపై ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని జగన్ గుర్తు చేశారు.

**వాటిపై దృష్టి సారించాల్సి ఉంది:**

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి వైఎస్సార్‌సీపీ అండగా ఉండాలనే కోణంలో సమావేశంలో జగన్ పలు అంశాలు నిర్దేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు, పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు.

**హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి:**

రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. బాధితులకు అన్యాయం జరుగుతున్న ప్రతిచోటా వైయస్ఆర్‌సీపీ ఉండాలని వైయస్ జగన్ సూచించారు. ప్రజలకు కూటమి పార్టీలు 143 వాగ్దానాలను ఇచ్చాయి. సూపర్ సిక్స్ కాస్తా గాలికి వదిలేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, ప్రజల జీవన ప్రమాణాల్లో తీసుకువచ్చిన మార్పులను మరోసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు వాగ్దానాల అమలు అనేది ఎక్కడా లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోంది. సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావడం లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేదలు తమ పిల్లలను చదివించుకోలేక, బడికి పంపాల్సిన పిల్లలను కూలికి పంపుతున్నారు. ఇటువంటి స్థితిలో వైయస్సార్‌సీపీ వారికి అండగా నిలబడుతుంది.

**రైతుల్లో భరోసా కల్పించాలి:**

రైతులను పట్టించుకునే తీరికే కూటమి ప్రభుత్వానికి లేదు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో రైతేరాజుగా ప్రాధాన్యత ఇచ్చాం. రైతుభరోసా ద్వారా రైతులకు అండగా నిలిచాం. విత్తనం నంచి విక్రయం వరకు ఆర్బీకేల ద్వారా ఆనాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంది. నేడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇటీవలే గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్ళిన వైఎస్ జగన్‌కి మిర్చిరైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. దీనిపై వెంటనే సీఎం చంద్రబాబు స్పందించి కేంద్రానికి ఒక లేఖ రాసి, కేంద్రం ద్వారా మిర్చి కొనుగోళ్లు చేయిస్తామంటూ ఒక ప్రకటన చేసి, చేతులు దులుపుకున్నారు. ఆ తరువాత మిర్చి రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు మిర్చి రైతులు కనీస ధరలు లేక, అప్పులపాలై దారుణ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మిర్చి రైతులకు అండగా వైయస్ఆర్‌సీపీ కూటమి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడంతో పాటు, రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తే ఏ రకంగా మిర్చి రైతులను ఆదుకుంటామో కూడా వారికి ఒక భరోసాను కల్పించాలని వైఎస్ జగన్ నిర్దేశించారు.

**పొగాకు రైతుల గోడు కూటమి సర్కార్‌కు పట్టడం లేదు:**

పొగాకు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పొగాకు రైతులు తమ పంటను వ్యాపారులు కనీస మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని చెబితే, సదరు వ్యాపారుల ఫ్యాక్టరీలకు కరెంట్ తీసేస్తాను అంటూ చంద్రబాబు డ్రామాలు ఆడారు. పొగాకు రైతులను అప్పటికప్పుడు నమ్మించి పంపి, ఆ తరువాత వారి గోడును కనీసం పట్టించుకోని ఘనుడు చంద్రబాబు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పొగాకు రైతుల విజ్ఞప్తులకు స్పందించి వ్యాపారులు తప్పకుండా కొనుగోలు చేయాలని, లేని పక్షంలో మేమే కొనుగోలు చేస్తామని చెప్పి, మార్క్‌ఫెడ్ ద్వారా రూ.200 కోట్లకు పైగా వెచ్చించి మద్దతు ధరకు కొనుగోలు చేయించారు. అదీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి. ఈరోజు మార్కెట్‌లో క్వింటా పొగాకు రూ.36 వేలు ధర పలకాల్సి ఉండగా, మార్కెట్‌లో రూ.22 వేలకు కూడా కొనడం లేదు. అందుకే పొగాకు రైతుల పక్షాన ఉద్యమించడానికి వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉండాలని సమావేశంలో వైఎస్ జగన్ నిర్దేశించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున వివరించారు.

# రాజధానిలో మరిన్ని భూములు సమీకరణ

-మొదటిపేజీ తరువాయి

అవసరాలకు అదనంగా భూ సేుకరణ సహా పలు అంశాలను చర్చించారు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సీఎం తెలిపారు. అదనపు భూుసేుకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దన్నారు. తనకు, రైతుులకు మధ్య దూరం ఉండదని చెప్పారు. 'కృష్ణా నదిపై మరో మూడు నాలుగు వారధులు కూడా మస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాజధాని విస్తురించి పెద్దఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు" అని సీఎం పేర్కొన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల స్మారక చిహ్నం ఏుర్పాటు చేయాలని రైతులు కోరగా... శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. రాజధాని పరిధిలోని గ్రామ కంతాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని అభ్యర్థించగా, దీన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు అని.. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య అడుగు అవుతుందని సీఎం చెప్పారు. రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని, రైతుల మంచి మనసును ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులుకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను చంద్రబాబు ఆహ్వానించారు. సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బయటపడిన బాబు భూ దాహం**

రాజధాని అవసరాలకు మరో 44,676 ఎకరాలు సమీకరించనున్నట్లు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం లీక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు చంద్రబాబు భూ దాహం రాజధాని రైతులతో నిర్వహించిన సమావేశంలోనే బయటపడింది. ప్రభుత్వ భూమితో కలిపి ఇప్పటికే రాజధాని అవసరాలకు సీఆర్‌డీఏ చేతిలో 53,749 ఎకరాలున్న విషయం తెలిసిందే. ఇందులో రైతుల నుంచి సమీకరించిన భూమి 34,566 ఎకరాలు ఉంది. ఇంత భూమి ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయం, స్టేడియాల పేరుతో మరో 44 వేల ఎకరాలకు పైగా భూములను రైతుల నుంచి తీసుకోవాలని ముందుగా నిర్ణయించుకున్న తరువాతనే చంద్రబాబు ప్రభుత్వం మీడియాకు లీకు ఇచ్చింది. ఈ విషుయం సోమవారం రైతులతో సీఎం నిర్వహించిన సమావేశంలోనే బట్టబయలైంది. తుళ్లూరు, అమురావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధి లో మరిన్ని గ్రామాలలో భూములు సమీకరించాలని చంద్రబాబు సర్కారు నిర్ణయం తీసేసుకుని.. ఇప్పుడు భూముల విలువ పెరగాలంటే అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాుణం పేరు చెబుతోంది. అవి చేపట్టడానికి అవసరమైన భూములను రైతుల నుంచి తీసుకుంటామని రైతుల సమావేశంలో సీఎం చెప్పడం గమనార్హం.

# ఇప్పుడు సజ్జలే టార్గెట్టా...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అరెస్ట్ లు జరుగుతున్నాయి. ఐపీఎస్ లతో పాటు రాజకీయ నేతలు కూడా ఇప్పటికే జైలుకు వెళుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బందులు పెట్టిన వారిపై పాత కేసులు తోడి మరీ లోపలికి పంపుతున్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్ తో పాటు తాజాగా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు ఇలా ఒక్కొక్కరు కీలక నేతలు జైలుకు వెళ్లి వస్తున్నారు. వీరిలో కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు రాగా, మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్నారు. అయినా సరే.. గతంలో కీలకంగా మారిన వారందరిపైనా వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పుడు అందరి వేళ్లూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపుతున్నాయి.. సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆయనకు అప్పటి విపక్షాలు సకల శాఖ మంత్రిగా కూడా పేరు పెట్టారు. ప్రధానంగా హోం శాఖను ఆయన చెప్పుచేతల్లో ఉంచుకుని మరీ నాడు టీడీపీ నేతలను, కార్యకర్తలపై కేసులు పెట్టడమే కాకుండా, సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యాభై మూడు రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉండటానికి కూడా సజ్జల డైరెక్షన్ అని టీడీపీ నేతలు బలంగా నమ్ముతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ ను బయటకు తీసుకు వచ్చి నాడు సీఐడీ, ఇతర పోలీసు అధికారులతో మాట్లాడి చంద్రబాబు అరెస్ట్ వెనక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని టీడీపీ అగ్రనేతలే భావిస్తున్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లే నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ పెద్దలకు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఏమీ చేయలేకపోతున్నామన్న బాధ కనిపిస్తుంది. అయితే చట్టప్రకారంగా, అన్ని ఆధారాలను సేకరించిన తర్వాతనే ముందుకు వెళితేనే న్యాయస్థానాల్లో కూడా సజ్జలకు వెసులుబాటు లభించదన్న అంచనాలతో అధికారులు చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి పార్టీలకు కొరకరాని కొయ్యగా మారిన తరుణంలో ఆయన అరెస్ట్ ఎప్పుడు అన్నది ప్రతి రోజూ సోషల్ మీడియాలో టాపిక్ గానే మారింది. కొసరు నేతలకు కోరి పదవులు ఇస్తారా ఏంది? బలమైన చట్టం ఉన్న... అదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నమోదవుతాయన్న కేసుల విషయంలో ముందస్తు బెయిల్ ను న్యాయస్థానం నుంచి తెచ్చుకుని కొంత ఊరట చెందుతున్నారు. అయితే తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు బిగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అటవీ భూముల ఆక్రమణలో సజ్జల కుటుంబం ప్రమేయం ఉందని అధికారులు దాదాపు నిర్ధారణకు వచ్చారు. అటవీ శాఖ చట్టాలు చాలా బలంగా ఉంటాయి. అందుకే సజ్జల రామకృష్ణారెడ్డిని ఈ కేసులో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు రిజర్వు ఫారెస్ట్ లో అడవిని నరికి అడ్డంగా సజ్జల ఫ్యామిలీ దున్నేసిందన్న ఆరోపణలున్నాయి. అరవై ఎకరాల ఫారెస్ట్ భూమి ఆక్రమించారంటూ అటవీ, రెవెన్యూ శాఖల నివేదిక కూడా ఇవ్వడంతో ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎప్పుడైనా అరెస్ట్ చేసే అవకాశముందన్న వార్తలు వస్తున్నాయి. యాభై ఎకరాలు ఆక్రమణకు గురైందని అటవీశాఖ చెప్పడంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు లోతుగా సర్వే చేసి పూర్తి స్థాయిలో కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

## మీరే పార్టీ.. పార్టీయే మీరు:

-మొదటిపేజీ తరువాయి

గొంతులేని వారికి బాసటగా నిల్చేది ఎప్పుడైనా మనమే. ప్రతి సమస్యలోనూ మనం బాధితులకు తోడుగా ఉంటాం. తొలి నుంచి అలా నిలుస్తోంది, ఆ పని చేస్తోంది ఒక్క వైయస్ఆర్‌సీపీనే. రాష్ట్రంలో ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఆయన చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో మీ జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీదే. అందుకే ప్రజా సంబంధిత అంశాల్లో చొరవ చూపాలి. అంతేకానీ, ఒకరి ఆదేశాల కోసం ఎదురు చూడొద్దు. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిని స్వయంగా కలవాలి. అలా వారితో కలిసి మొదట కదలాల్సిందే మీరే అన్న విషయం గుర్తుంచుకొండి.

మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు ఉండాలి. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషి చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. పార్టీకి జిల్లాల్లో మీరే సర్వం. జిల్లాల్లో అన్ని స్థానాల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మీది. మనసా వాచా కర్మేణా అదే తలంపుతో పార్టీని నడపాలి. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని గెలిపించడంలో మీదే కీలక పాత్ర. దీని కోసం ఏం చేయాలన్న దానిపై వ్యూహంతో కదలండి. గట్టిగా పని చేయండి. బాధితులకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి. మనమంతా రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాల కోసం పెట్టామనే విషయం మరిచిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు వచ్చిన అవకాశాలను వదిలి పెట్టకూడదు. జిల్లాస్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను మీరు బాగా వెలుగులోకి తీసుకు వస్తేనే ప్రజలకు దగ్గరవుతాం.

**ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంపై..:**

మామూలుగా రెండు, మూడేళ్ళైతే కానీ ప్రభుత్వ వ్యతిరేకత బయటకు కనిపించదు. కాని ఏడాదిలోపే ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తి చేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలి. అందుకే పార్టీ పరంగా నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లాల అధ్యక్షులతో పాటు, పార్టీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, పీవీ మిధున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, జి.శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కమిటీ

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని రఘురామరాజు అన్నారు. ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదని చెప్పారు. ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపైన తమ కమిటీలో చర్చించి, సంబంధిత అధికారులకు లేఖలు పంపిస్తామని తెలిపారు. చర్యలకు రిఫర్ చేస్తామని... కానీ నేరుగా చర్యలు తీసుకునే అధికారం కమిటీకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని పిటిషన్లు తమ దృష్టికి వచ్చాయని... అయితే సుమోటోగా కేసులు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కమిటీ ఉందన్నారు. ఈ కమిటీని పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రఘురామరాజు వెల్లడించారు.

## యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి



షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉండి పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

**రూ.50లక్షల పరిహారం**

ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్ధం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు ఉదయ్ ప్రయాణం స్పూర్తిదాయకం: సీఎం చంద్రబాబు, లోకేశ్



**అమరావతి:** ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.